HAPPY DUSSEHRA

నిజం చెపుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక

HAPPY
Dussehra

సూర్యాపేట శనివారం 12-10-2024 ఎడిటర్: కామళ్ల కాంతయ్య సంపుటి: 3 సంచిక: 252 పేజీలు: 4 వెల: రూ.1/-

మీకు, మీ కుటుంబ సభ్యులకు
విజయదశమి
శుభాకాంక్షలు
శ్రీ వి. జగదీశ్వర్ గౌడ్ గారు
శేరిలింగంపల్లి నియోజకవర్గం
కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్
యం.డి. బషీర్ఉద్దీన్
ఎఐపిసి మెంబర్ తెలంగాణ
షేక్ ఖాజాపాషా
రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ మైనారిటీ సెల్
బి. గోపాల్ నాయక్
కొండాపూర్ డివిజన్ వైస్ ప్రెసిడెంట్
యం.డి. నసీరుద్దీన్
ఎఐపిసి మెంబర్
యం.డి. అజార్
ఎఐపిసి మెంబర్
అబ్దుల్ అహద్
కొండాపూర్ డివిజన్ సోషల్ మీడియా వైస్ ప్రెసిడెంట్
యం.డి. గౌస్ ఉద్దీన్
ఎఐపిసి మెంబర్ తెలంగాణ
Al FATTAH SBR YOUTH INDIAN ORGANISATION

చర్ల మండల ప్రజలకు, సిబ్బందికి
విజయదశమి
(దసరా)
శుభాకాంక్షలు
ఎన్. నరేంద్ర, ప్రిన్సిపాల్
జూనియర్ కళాశాల, చర్ల మం॥, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.

చర్ల మండల ప్రజలకు, సిబ్బందికి
విజయదశమి
దసరా
శుభాకాంక్షలు
కే. ఈదయ్య, MPDO
మండల పరిషత్ అభివృద్ధి శాఖ అధికారి
చర్ల మం॥, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.
ఎస్.కె. హజరత్ వలి, MPO
మండల పంచాయతీల అధికారి,
చర్ల మం॥, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.

చర్ల మండల ప్రజలకు,
సిబ్బందికి
విజయదశమి
(దసరా)
శుభాకాంక్షలు
ఎం. శ్రీనివాస్, తహసీల్దార్
మండల రెవెన్యూ అధికారి,
చర్ల మం॥, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.


CSC
Digital India
DIGITAL SEVA
PM KISAN
LIC
Digital Seva

VAMSHI CSC ONLINE BANK
Kranthi Nagar, Aler
☎ 92955559772

- ✓ Pan Card
- ✓ Adhar Download
- ✓ Eshram Card
- ✓ PM Kisan
- ✓ Ticket Booking (Train, Flight)
- ✓ Vehicle Insurance
- ✓ Driving Licence
- ✓ LIC Payment
- ✓ Estore Booking
- ✓ Cash Withdrawal
- ✓ Money Transfer
- ✓ Color Print
- ✓ Arogya Sree
- ✓ Ayushman Bharat
- ✓ ABHA Card
- ✓ Speed Post
- ✓ Account Opening
- ✓ Recharge
- ✓ EMI Payment
- ✓ Bajaj Card Registration
- ✓ Current Bills

సూరారం గ్రామ ప్రజలకు మరియు ప్రియ మిత్రులకు...
దసరా
శుభాకాంక్షలు
మడక తిరుమల - ప్రతాప్ రెడ్డి
మాజీ MPTC సూరారం,
మం॥ మహదేవపూర్ జి॥ జయశంకర్
Vamshi Graphics Bhpl
Cell: 7673990317

ఓం సర్వ స్వరూపే సర్వేశే సర్వ శక్తి సమన్వితే
భయేభ్య స్త్రాహి నో దేవి దుర్గే దేవి నమోస్తుతే !!
సూరారం గ్రామ ప్రజలకు మరియు ప్రియ మిత్రులకు...
దసరా
శుభాకాంక్షలు
సూరారం, కాంగ్రెస్ గ్రామ కమిటి అధ్యక్షులు
మం॥ మహదేవపూర్ జి॥ జయశంకర్
చల్ల రమేష్ రెడ్డి
Vamshi Graphics Bhpl
Cell: 7673990317

దుర్గమాత ఆశీస్సులతో
రాష్ట్ర ప్రజలందరికీ, మరియు ప్రియ మిత్రులకు...
విజయదశమి శుభాకాంక్షలు
మాజీ సర్పంచ్ సూరారం,
మం॥ మహదేవపూర్ జి॥ జయశంకర్
నాగుల లక్ష్మరెడ్డి
VAMSHI GRAPHICS BHPL
CELL: 7673990317

దుర్గమాత ఆశీస్సులతో
రాష్ట్ర ప్రజలందరికీ, మరియు ప్రియ మిత్రులకు...
విజయదశమి శుభాకాంక్షలు

దసరా పండుగ సందర్భంగా
ఈ రోజు మన
కార్యాలయానికి సెలవు.
రేపు సంచిక వెలువడదు.

నిజం చెపుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శనివారం | 12-10-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 252 | పేజీలు: 4 | వెల: రూ.1/-

30 రోజుల్లో ప్రజలకు డిజిటల్ హెల్త్‌కార్డులు

హైదరాబాద్,౯(నిజం చెపుతాం
మరో 30 రోజుల్లో ప్రజలకు డిజిటల్ హెల్త్‌కార్డులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. దుర్గాబాయి దేశ్‌ముఖ్ రెనోవా క్యాన్సర్ ఆస్పత్రిని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. విద్య, ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోంది.

ఇందిరమ్మ కమిటీల ఏర్పాటుపై తెలంగాణ ప్రభుత్వం జీవో జారీ

- గ్రామస్థాయిలో చైర్మన్‌గా సర్పంచ్ లేదా ప్రత్యేక అధికారి
- మున్సిపాలిటీ పరిధిలో చైర్మన్‌గా కౌన్సిలర్ లేదా కార్పోరేటర్
- కన్వీనర్‌గా పంచాయతీ కార్యదర్శి లేదా వార్డు ఆఫీసర్

హైదరాబాద్,అక్టోబర్11,(నిజం చెపుతాం) పంచాయతీ, మున్సిపల్, వార్డు స్థాయిలో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వం శుక్రవారం నాడు జీవో జారీ చేసింది. గ్రామస్థాయిలో సర్పంచ్ లేదా ప్రత్యేక అధికారి, మున్సిపాలిటీ స్థాయిలో కౌన్సిలర్ లేదా కార్పోరేటర్ చైర్మన్‌గా కమిటీలు ఏర్పాటు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శి లేదా వార్డు ఆఫీసర్ ఇందిరమ్మ ఇళ్ల కమిటీ కన్వీనర్‌గా ఉంటారని జీవోలో ప్రభుత్వం పేర్కొంది. ఇద్దరు డ్వాక్రా గ్రూపు సభ్యులు, ముగ్గురు స్థానికులు కమిటీలో సభ్యులుగా ఉంటారని పేర్కొంది. ఈ కమిటీ అధికారులతో సమన్వయం చేసుకుంటూ కొనసాగనుంది. శనివారం నాటికి ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ అయ్యాయి. కమిటీల కోసం పేర్లు పంపించాలని ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లను ప్రభుత్వం ఆదేశించింది.

రేవంత్ రెడ్డి గారూ...

ఆ డబ్బులకు నేనే ప్రత్యక్ష సాక్షిని!

- పేదలు బర్రెలు, గొర్రెలు పెంచుకుంటూ బతకాలని కేసీఆర్ భావించారని సీఎం విమర్శలు
- సీఎం మాటలు విడ్డూరంగా ఉన్నాయని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కౌంటర్
- కేసీఆర్ టైంలో ప్రతిభావంతులైన బిడ్డలకు క్షణాల్లో లక్షలు పడేవని వెల్లడి
- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

హైదరాబాద్,అక్టోబర్11, (నిజం చెపుతాం) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పేదలు, ఎస్సీ, ఎస్టీలు గొర్రెలు, బర్రెలు, చేపలు పెంచుకుంటూ బతకాలని కేసీఆర్ భావించారని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొందుర్గులో నిర్వహించిన సభలో సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు.

ఈ వ్యాఖ్యలపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎక్స్ వేదికగా స్పందించారు.”రేవంత్ రెడ్డి గారు, మీరు ఈ రోజు కొందుర్గులో మాట్లాడిన మాటలు చాలా విడ్డూరంగా ఉన్నాయి. కేసీఆర్ గారు ఎస్సీ, ఎస్టీలను గొర్రెలకు బర్రెలకు పరిమితం చేశారని మీరు నింద వేయడం గురించి రేపు అన్ని వివరాలతో మీడియాతో మాట్లాడుతాను కాని, ముందు మీ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలల నుండి ముగ్గురు సాఫ్ట్ బాల్ క్రీడాకారులు తైవాన్ ఇంటర్నేషనల్ టోర్నీకి సెలక్ట్ అయ్యారు. వాళ్ల చార్జీలకు ఐదు లక్షల రూపాయలు కూడా మీ అధికారులు ఇవ్వడం లేదంట! ఆ పిల్లలు ఇక గొర్రెలు బర్రెలు కాయకపోతే ఏం చేస్తారు? కేసీఆర్ గారి టైంలో అయితే ఇలాంటి ప్రతిభావంతులైన బిడ్డలకు క్షణాల్లో లక్షల్లో డబ్బులు పడేవి. దానికి నేనే ప్రత్యక్ష సాక్షిని” అని ప్రవీణ్ కుమార్ రాసుకొచ్చారు.

తెలంగాణ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్

- చెడు మీద నిత్యం పోరాటం చేస్తూ మంచి దిశగా సాగడమే విజయదశమి అన్న కేసీఆర్
- తెలంగాణ ప్రజల జీవితాల్లో దసరాకు ప్రత్యేక స్థానం ఉందన్న మాజీ సీఎం
- అలాయ్ బలాయ్‌తో సామాజిక సామరస్యం పరిఢవిల్లుతుందన్న కేసీఆర్

హైదరాబాద్,అక్టోబర్11,(నిజం చెపుతాం) బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మనిషి తనలోని చెడు మీద నిత్యం పోరాటం చేస్తూ మంచి దిశగా విజయం సాధించాలనే జీవన తాత్వికతను విజయ దశమి మనకు తెలియజేస్తుందన్నారు. దసరా రోజు శుభసూచకంగా పాలపిట్టను దర్శించి శమీ వృక్షానికి పూజ చేసి, జమ్మి ఆకును బంగారంలా భావించి పెద్దలకు సమర్పించుకుని వారి ఆశీర్వాదం తీసుకోవడం ఆచారమని గుర్తు చేశారు.తెలంగాణ ప్రజల జీవితాల్లో దసరా పండుగకు ప్రత్యేక స్థానం ఉందని, అలాయ్ బలాయ్ తీసుకుని పరస్పర ప్రేమాభిమానాలను పంచుకోవడం ద్వారా దసరా పండుగ సందర్భంగా ప్రజల నడుమ సామాజిక సామరస్యం పరిఢవిల్లుతుందన్నారు.

ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్‌ను నియమించిన తెలంగాణ ప్రభుత్వం

- హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ షమీమ్ అక్తర్‌ను నియమించిన ప్రభుత్వం
- 60 రోజుల్లో నివేదికను సమర్పించాలని ఆదేశం
- ఎస్సీ వెనుకబాటుతనాన్ని ఉపకులాల వారీగా అధ్యయనం చేయనున్న కమిషన్

హైదరాబాద్,అక్టోబర్11,(నిజం చెపుతాం) ఎస్సీ వర్గీకరణపై తెలంగాణ ప్రభుత్వం ఏకసభ్య కమిషన్‌ను నియమించింది. హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్‌ను నియమించింది. 60 రోజుల్లో ఎస్సీ వర్గీకరణపై నివేదికను సమర్పించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఎస్సీల వెనుకబాటుతనాన్ని ఉపకులాల వారీగా ఈ ఏకసభ్య కమిషన్ అధ్యయనం చేయనుంది.సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఎస్సీ వర్గీకరణ కోసం తెలంగాణ ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. పలు పర్యాయాలు సమావేశమైన ఈ కమిటీ... ఎస్సీ రిజర్వ్‌డ్ కులాల వర్గీకరణపై అధ్యయనం చేసేందుకు ఏకసభ్య జ్యుడిషియల్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని సిఫార్సు చేసింది. ఈ క్రమంలో ప్రభుత్వం షమీమ్ అక్తర్‌ను నియమించింది.

రాష్ట్ర ప్రజలకు ... దసరా శుభాకాంక్షలు

- ప్రజలందరికీ సుఖసంతోషాలు ప్రసాదించాలని దుర్గామాతను ప్రార్థించిన సీఎం

హైదరాబాద్,అక్టోబర్11,(నిజం చెపుతాం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక జీవన విధానంలో దసరాకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. విజయానికి చిహ్నంగా దసరా పండుగను విజయదశమి పేరుతో దేశవ్యాప్తంగా జరుపుకుంటారని పేర్కొన్నారు. దసరా రోజున కుటుంబంలోని సభ్యులందరూ ఒకేచోట చేరి సంబురాలు జరుపుకోవడం తెలంగాణ సబ్బండ వర్గాల ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు.శమీపూజ చేసి జమ్మి ఆకును బంగారంగా భావించి అలాయ్ బలాయ్ ఇస్తారని, పెద్దల ఆశీర్వాదం తీసుకుంటారని గుర్తు చేశారు. శుభసూచకంగా భావించే పాలపిట్టను దర్శించుకోవడం తెలంగాణ ప్రాంతానికి ప్రత్యేకమని తెలిపారు. తెలంగాణకు నిత్య విజయాలు కలగాలని, ప్రజలందరికీ సుఖసంతోషాలను ప్రసాదించాలని దుర్గామాతను ప్రార్థిస్తున్నట్టు పేర్కొన్నారు.

కనుల పండువగా శ్రీవారి మహా రథోత్సవం

- తిరుమలలో వైభవంగా సాలకట్ల బ్రహ్మోత్సవాలు
- శుక్రవారం రాత్రి అశ్వ వాహన సేవతో ముగియనున్న వాహన సేవలు
- చక్రస్నానంతో ముగియనున్న బ్రహ్మోత్సవాలు

తిరుమల,అక్టోబర్11,(నిజం చెపుతాం) తిరుమలలో శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు కనుల పండువగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మహా రథోత్సవాన్ని నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు వేడుకలో పాల్గొని జయజయధ్వానాలు చేశారు. మహారథంపై శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామివారు తిరుమాడ వీధుల్లో ఊరేగారు. గోవింద నామస్మరణతో భక్తులు రథాన్ని లాగారు. ఈ రోజు (శుక్రవారం) రాత్రి శ్రీవారు అశ్వ వాహనంపై కల్కి అలంకారంలో భక్తులకు అభయమివ్వనున్నారు. దీంతో శ్రీవారి వాహన సేవలు ముగియనున్నాయి.శనివారం (రేపు) చివరి ఘట్టమైన చక్రస్నానంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. ఇప్పటికే టీటీడీ ఈవో శ్యామలరావు ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులు ప్రశాంతంగా పుణ్యస్నానాలు ఆచరించేందుకు ఏర్పాట్లు చేశారు. పుష్కరిణిలో ఇబ్బంది లేకుండా భద్రతాపరమైన చర్యలు తీసుకుంటున్నారు. తిరుమలలో శ్రీవారి సర్వదర్శనానికి 12 గంటల సమయం పడుతుండగా, 26 కంపార్టుమెంట్లలో భక్తులు వేచి ఉన్నారు. గురువారం 60,775 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోగా, 25, 288 మంది తలనీలాలు సమర్పించారు. శ్రీవారికి హుండీ కానుకల ద్వారా గురువారం రూ.3.88 కోట్ల ఆదాయం వచ్చింది.

రాజకీయాల్లోకి వచ్చిన సినీ విలన్ సాయాజీ షిండే

- సాయాజీ షిండేకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అజిత్ పవార్
- అజిత్ పవార్ పార్టీని నడిపించే విధానంపై ప్రశంసలు
- స్వార్థం లేకుండా రాజకీయాల్లోకి వచ్చానన్న సాయాజీ షిండే

మహారాష్ట్ర,అక్టోబర్11,(నిజం చెపుతాం) సినీ విలన్ సాయాజీ షిండే మహారాష్ట్రలో రాజకీయ ఆరంగేట్రం చేశాడు. ఈరోజు అజిత్ పవార్‌కు చెందిన ఎన్సీపీలో చేరారు. సాయాజీ షిండేకు కండువాను కప్పి అజిత్ పవార్ పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన అనంతరం సాయాజీ షిండే మాట్లాడుతూ... తాను చాలాకాలంగా సేవా కార్యక్రమాలను చేస్తున్నానని, ఈ సేవల్ని ఇకముందూ కొనసాగిస్తానన్నారు. అజిత్ పవార్ పార్టీని నడిపించే విధానంపై ఆయన ప్రశంసలు కురిపించారు.ఆయన పార్టీ విధానాలు ఆకర్షణీయంగా ఉన్నాయని, అందుకే ఈ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నానని తెలిపారు. తాను ఎన్నో సినిమాల్లో రాజకీయ నాయకుల పాత్రలను పోషించానని, కానీ ఇప్పటి వరకు నిజ జీవితంలో రాజకీయ నాయకుడిగా మారలేదన్నారు. తాను ఎలాంటి స్వార్థం లేకుండా రాజకీయాల్లోకి వచ్చానన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రాజీనామా

వలిగొండ అక్టోబర్ 11 (నిజం చెపుతాం)

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ శుక్రవారం ఉమ్మడి జిల్లా అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. ఉద్యమకారుల ఫోరంలో ఎలాంటి కేసులు లేని త్యాగాలు లేని వారిని తీసుకొని నకిలీ ఉద్యమకారులతో ఉద్యమకారుల ఫోరం నడపడం అంటే నిజమైన ప్రతి ఉద్యమకారుడిని అవహేలన చేసినట్లేనని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం నిజమైన ఉద్యమకాలను గుర్తించాలని ఎలాంటి ఉద్యమాలు చేయని నకిలీ ఉద్యమకారులను ఉద్యమకారుల ఫోరం పేరుతో ముందుకు వస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చేతనైతే అసలైన ఉద్యమకారులు ఎవరో చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు.

దసరా కానుకగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహాత్మ జ్యోతిబాపూలే బీసీ విదేశీ విద్యానిధి పథకానికి నిధులు విడుదల చేయాలి

బీసీ సంక్షేమ శాఖ ఒక అనాధ శాఖగా మారింది.........లింగంగౌడ్ ధ్వజం

మిర్యాలగూడ అక్టోబర్ 11 (నిజం న్యూస్)

విదేశాలలో చదువుకునే మెరిట్ బీసీ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో విద్యార్థికి రూ.20 లక్షల రూపాయల చొప్పున విదేశీ విద్యా నిధి పథకం అమలు చేస్తుందని అది వస్తుందనే ఆశతో విద్యార్థులు విదేశాలకు చదువుకునేందుకు వెళ్లారని గత రెండు సీజన్ ల నుంచి విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారే గాని ఆ తర్వాత వారిని పట్టించుకునే నాధుడే కరువయ్యారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ధ్వజమెత్తారు.దసరా కానుకగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహాత్మ జ్యోతిబాపూలే బిసి విదేశీ విద్యానిధి పథకాన్ని నిధుల విడుదల చేయాలని, అర్హులైన వారిని జాబితా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ సంవత్సరం జనవరి,ఆగస్టు మధ్యలో ఐదు వేల మంది అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించారని,నెలలు గడుస్తున్న అభ్యర్థులను ఖరారు చేయడంలో నిర్లక్షం వహిస్తున్నారని అన్నారు. బీసీ సంక్షేమ శాఖ ఒక అనాధ శాఖగా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు రాంబాబు యాదవ్, నక్క సుధాకర్, దోనేటి శేఖర్ పాల్గొన్నారు.

డ్రైనేజీ నిర్మాణం ఏర్పాటు చేయాలి

ఆలేరు అక్టోబర్ 11 (నిజం చెపుతాం)

డ్రైనేజీ నిర్మాణం ఏర్పాటు చేయాలని అంతర్జాతీయ మానవ హక్కుల కమీషన్ జిల్లా ప్రదాన కార్యదర్శి పటేల్ వంశీరెడ్డి అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ లో డ్రెయినేజీ లు లేక మోరిలలో సమస్యలు ఉన్నాయని,మంచి నీటి పారుదల కు డ్రెయినేజీ వాటర్ పైప్ లైన్ ఒకే చోట ఉండి పగుళ్ళు ఉంటున్నాయి.వాతావరణ పరిస్థితులకి దోమల కారణంగా ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారు అన్నారు.ప్రజా ఆరోగ్య సమస్యలపై మున్సిపల్ అదికారులు పారిశుధ్య పనులపై నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు.ఆరోగ్య సమస్యలు రాకుండా ఉండేందుకు అండర్ డ్రెయినేజీ ఏర్పాటు చేయాలి.కాలనీ సమస్యలు తీర్చేందుకు అన్ని వార్డు కౌన్సిలర్ లు తగు జాగ్రత్తలు తీసుకోవాలనీ అన్నారు.

గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో చలో రేవంత్ రెడ్డి నిరసన వాల్ పోస్టర్ విడుదల

మిర్యాలగూడ, అక్టోబర్ 11(నిజం న్యూస్)

గిరిజన విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ధీరావత్ కోట్యా నాయక్ గారి ఆధ్వర్యంలో ఈ రోజు మిర్యాలగూడ పట్టణంలో లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, ఈనెల 21న చలో రేవంత్ రెడ్డి గారి ఇంటి ముందు నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టనున్న నేపథ్యంలో వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు లావూరి రవీందర్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా నాయకులు వాంకుడోత్ అఖిల్ నాయక్, ఇస్లావత్ అంజి నాయక్, మండల నాయకుడు లావూరి రామారావు నాయక్ తదితరులు పాల్గొన్నారు. వారు లంబాడీలకు హక్కుల కోసం పోరాడుతామంటూ, తమ డిమాండ్లను నెరవేర్చకపోతే రానున్న రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు.పోస్టర్ విడుదల అనంతరం వారు మాట్లాడుతూ, గిరిజన సామాజిక వర్గానికి న్యాయం జరగాలని, లంబాడీ ప్రజలకు ప్రాధాన్యం కల్పిస్తూ మంత్రి పదవి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

కులమత బేధాలు తారతమ్యాలు లేకుండా చేయడమే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఉద్దేశం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారికి స్కూలు మంజూరు చేసినందుకు మునుగోడు నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు

మునుగోడు ప్రజలకు రావలసిన హక్కుల విషయంలో నిధుల విషయంలో అభివృద్ధి విషయంలో ఏ త్యాగానికైనా ఏ పోరాటానికైనా సిద్ధమే రాజీ పడేది లేదు

...... ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ శంకుస్థాపన కార్యక్రమంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

స్వాగతం
తెలంగాణ ప్రభుత్వం
విద్యా శాఖ
యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్
కార్యక్రమము

మునుగోడు అక్టోబర్ 10 (నిజం న్యూస్): మునుగోడు నియోజకవర్గం మునుగోడు మండలం కల్వకుంట్ల గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి శంకుస్థాపన కార్యక్రమానికి వచ్చిన రాజగోపాల్ రెడ్డి కి పూర్ణకుంభంతో స్వాగతం పలికిన అధికారులు

కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారి కామెంట్స్....

ఇది స్కూల్ కాదు దేవాలయం మండలానికి ఆరు పాఠశాలల చొప్పున 50 పాఠశాలలు కట్టించే బాధ్యత నాది అభివృద్ధి విషయంలో తెలంగాణ మొత్తం వచ్చి మునుగోడు ను చూసి వెళ్లాలి మునుగోడు నియోజకవర్గంలో విద్యా వైద్య విషయంలో నిర్లక్ష్యం జరిగింది దానిని సరి చేయాల్సిన బాధ్యత నాతోపాటు మీ అందరి పైన ఉంది తెలంగాణ మొత్తం మాట్లాడుకుంటున్నారు 119 మంది ఎమ్మెల్యేలలో ఏ ఒక్క ఎమ్మెల్యే కూడా బెల్ట్ షాపులు మూసి వేయలేదని మునుగోడు ఎమ్మెల్యే తప్ప మీ గ్రామాల అభివృద్ధి జరగాలంటే విద్య వైద్యం వికసించాలంటే ప్రజలందరూ బెల్ట్ షాపుల విషయంలో కఠినంగా వ్యవహరించాలి

గతంలో కులమత బేధాలు లేకుండా అందరూ ఒకే చోట చదువుకున్నాం మళ్లీ ఇప్పుడు అదే పద్ధతిలో ఈ కొత్త స్కూల్స్ ప్రారంభిస్తున్నాం కులమత బేధాలు తారతమ్యాలు హెచ్చుతగ్గులు గొప్ప పేద లాంటివి ఏవి ఉండకుండా చేయాలి అంటే ఇటువంటి స్కూల్స్ రావాలి... కులం లేదు మతం లేదు మనమంతా ఒక్కటే మానవత్వం తో ముందుకు వెళ్లాలని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారికి స్కూలు మంజూరు చేసినందుకు మునుగోడు నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు మునుగోడు ప్రజలకు రావలసిన హక్కుల విషయంలో నిధుల విషయంలో అభివృద్ధి విషయంలో ఏ త్యాగానికైనా ఏ పోరాటానికైనా సిద్ధమే రాజీ పడేది లేదు 2018లో అతిరథ మహారదులు ఓడిపోయినప్పటికీ మునుగోడు ప్రజలు నన్ను గెలిపించారు మునుగోడు అభివృద్ధి కోసం అసెంబ్లీలో అహర్నిశలు కొట్లాడిన నా రాజీనామాతో ప్రభుత్వాన్ని మునుగోడు ప్రజల కాల దగ్గరికి తీసుకొస్తే 600 కోట్ల రూపాయల నిధులు వచ్చాయి మునుగోడు అభివృద్ధి కోసం రాత్రింబవళ్లు ఆలోచన చేస్తున్న

10 సంవత్సరాలు అధికారంలో ఉన్న ప్రభుత్వం విద్య వైద్యాన్ని ప్రైవేటు పాలు చేసింది కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులు కట్టి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది

జిల్లా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సోదరులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా ప్రాజెక్టుల విషయంలో అభివృద్ధిలో రాజీ పడడం లేదు త్వరలోనే ఎస్ ఎల్ బి సి సొరంగ మార్గం బ్రాహ్మణ వెల్లంల శివన్నగూడెం ప్రాజెక్టు పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు

టిఆర్ఎస్ 10 సంవత్సరాల కాలంలో నల్గొండ జిల్లాకు అన్యాయం జరిగిందిపూర్ణచంద్రరావు అడిషనల్ కలెక్టర్ కామెంట్స్.... ఒక ప్రాథమిక పాఠశాల ఉంటే నే గగనం అనే ఈ కుగ్రామానికి ఒక గొప్ప పాఠశాలను తీసుకురావడం అంత సులువు కాదు.నిన్న సాయంత్రం ఐదు గంటల వరకు కూడా మాకు ఈ స్కూలు మంజూర అయిందన్న విషయం తెలియదు... నేను అధికారిని అయినప్పటికీ మీ కృషికి కృతజ్ఞతలు సార్..

ఇలాంటి కార్యక్రమం చేసే ఆశీర్వచనం భగవంతుడు అందరికీ ఇవ్వడు..విద్య ద్వారా మేము ఈ సీట్లో కూర్చున్నాము.. విద్య ద్వారానే సమాజం ముందుకు వెళుతుంది.. రాబోయే కాలంలో ఇంటర్నేషనల్ స్టాండర్డ్ ఎద్యుకేషన్ ఇక్కడ లభిస్తుంది...

మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు -మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు

మిర్యాలగూడ అక్టోబర్ 11 (నిజం న్యూస్)

మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ధర్మ స్థాపనకు నిదర్శనంగా, విజయాలను అందించే విజయ దశమిగా దసరా పండుగను దేశవ్యాప్తంగా జరుపుకుంటారని ఆయన అన్నారు. దసరా రోజున శుభసూచకంగా పాలపిట్టను దర్శించి పవిత్రమైన జమ్మిచెట్టుకు పూజలు చేసే సాంప్రదాయం గొప్పదన్నారు. జమ్మి ఆకును బంగారంలా భావించి పంచుకొంటూ, పెద్దల ఆశీర్వాదాలను అందుకుంటూ, అలయ్-బలయ్ తీసుకొంటూ ప్రేమాభిమానాలను చాటుకోవడం దసరా పండుగ ప్రత్యేకత అని భాస్కర్ రావు అన్నారు. తెలంగాణ స్ఫూర్తితో దేశం ప్రగతిబాటలో నడువాలని ఆకాంక్షించారు. విజయ దశమి స్ఫూర్తిని కొనసాగిస్తామని అన్నారు. ప్రజలందరూ సుఖ శాంతులతో వర్ధిల్లాలని దసరా సందర్భంగా భాస్కర్ రావు కోరారు. తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ప్రగతి పథంలో నడిపించారని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్సే శ్రీరామరక్ష అని నల్లమోతు భాస్కర్ రావు తెలిపారు. -హమీద్ షేక్

మిర్యాలగూడ ప్రజలకు దసరా శుభాకాంక్షలు: ఎన్బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ

మిర్యాలగూడ అక్టోబర్ 11 (నిజం న్యూస్)

మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు బీఆర్ఎస్ యువనేత, ఎన్బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ధర్మ స్థాపనకు నిదర్శనంగా విజయాలను అందించే విజయ దశమి పండుగను దేశవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్నామని అన్నారు. పాలపిట్టను దర్శించి, జమ్మిచెట్టుకు పూజలు చేసే సాంప్రదాయం, జమ్మి ఆకులను బంగారంలా పంచుకోవడం వంటి సాంప్రదాయాలు దసరా పండుగకు ప్రత్యేకత కల్పిస్తాయని వివరించారు.తెలంగాణ రాష్ట్ర ప్రగతికి బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ నాయకత్వం వహిస్తున్నారని, రాష్ట్రాన్ని ప్రగతి బాటలో నడిపిస్తున్నారని అన్నారు. అంతేకాక, మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధికి నల్లమోతు భాస్కర్ రావు చేసిన కృషిని ప్రశంసించారు.దసరా సందర్భంగా ప్రజలందరికీ శుభం, సంతోషం, ప్రగతి కలగాలని నల్లమోతు సిద్దార్థ ఆకాంక్షించారు.

మిర్యాలగూడ ఎన్ఎస్పి క్యాంపు గ్రౌండ్ లో విజయదశమి సంబరాలు - హిందూ ఉత్సవ సమితి ఆహ్వానం

మిర్యాలగూడ అక్టోబర్ 11 (నిజం న్యూస్)

మిర్యాలగూడ, ఎన్ఎస్పి క్యాంపు గ్రౌండ్ లో ఈ సంవత్సరం కూడా దసరా విజయదశమి సంబరాలు అంబరాన్ని తాకేలా జరగనున్నాయి. గత 26 సంవత్సరాలుగా హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో విజయదశమి వేడుకలు విజయవంతంగా నిర్వహించబడుతున్నాయి. ఈ ఏడాది కూడా మరింత వైభవంగా ఈ వేడుకలు జరుగనున్నాయని హిందూ ఉత్సవ సమితి ప్రతినిధులు తెలిపారు.

అద్యక్షులు యడవెల్లి శ్రీనివాస్ రెడ్డి (రాంబో) మరియు కార్యదర్శి రేపాల పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు అక్టోబర్ 12వ తేదీ శనివారం సాయంత్రం 6 గంటలకు ఎన్ఎస్పి క్యాంపు గ్రౌండ్ లో జరగనున్నాయి. హిందూ బంధువులు తమ కుటుంబ సమేతంగా ఈ వేడుకలలో పాల్గొనాలని నిర్వాహకులు సాదరంగా ఆహ్వానిస్తున్నారు.వేడుకల్లో పాలు పిట్టను చూసి పరవశించడమే కాకుండా, జమ్మి చెట్టుకు ఘనంగా పూజలు చేయనున్నారు. ఆట పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరిస్తాయని తెలిపారు. జమ్మి ఆకులను పంచి, అలాయ్ బలాయ్ తీసుకోవడంతో పాటు నిలువెత్తు రావణాసురుడి దహనం, ప్రత్యేకమైన బాణాసంచాలతో క్రాకర్స్ షోను కన్నులారా వీక్షించే అవకాశం కల్పిస్తున్నారు.

దసరా సంబరాలను ఆత్మసాత చేసుకొని, మరో ఏడాది పాటు ఈ మధుర జ్ఞాపకాలను పదిలంగా మదిలో నిలుపుకొనాలని నిర్వాహకులు హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి ఆహ్వానం అందజేశారు.ఇట్లుఅధ్యక్షులు: యడవెల్లి శ్రీనివాస్ రెడ్డి (రాంబో)కార్యదర్శి: రేపాల పురుషోత్తం రెడ్డిహిందూ ఉత్సవ సమితి, మిర్యాలగూడ

రాజాపేట పోలీస్ స్టేషన్లో ఆయుధపూజ

రాజాపేట,అక్టోబర్11(నిజంచెపుతాం)

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని,రాజాపేట పోలీస్ స్టేషన్లో ఎస్ఐ ఉపేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఆయుధపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్టేషన్లో ఆయుధాలను శుభ్రపరిచి, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ.నిరంతరం ప్రజా సేవలో ఉండే పోలీసులకు దుర్గామాత అనుగ్రహం ఉండాలని.. సధా విజయం వరించాలని ఎస్ ఐ ఉపేందర్ యాదవ్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మైసయ్య,హెడ్ కానిస్టేబుల్ యాదయ్య మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పేద ప్రజలకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్య

మంజూరు చేయించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి ధన్యవాదాలు

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్

సంస్థాన్ నారాయణపురం అక్టోబర్11,(నిజం చెపుతాం): పట్టుదల తో మునుగోడు కు100 కోట్ల ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కృతజ్ఞతలు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్. పేద ప్రజలకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన మంచి నాణ్యమైన విద్య ను అందించాలనే లక్ష్యం తో ప్రభుత్వం యాంగ్ ఇండియా ఇంటిగ్రేటీడ్ ఇంటర్నేషనల్ స్కూల్స్ ను పెడుతున్నదని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. అయన మాట్లాడుతూ మొదట ఇంటిగ్రేటెడ్ స్కూల్ జాబితా లో లేని మునుగోడుకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పట్టు పట్టి సాధించి 100 కోట్ల రూపాయల స్కూల్ మంజూరు చేయించి కల్వకుంట్ల లో శంకుస్థాపన చేశారని తెలిపారు. దీంతో నియోజకవర్గం అభివృద్ధి పట్ల ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి ఉన్న పట్టుదల ను తెలియజేసిందన్నారు. గత ప్రభుత్వం కేజీ టూ పీజీ ఉచిత విద్య ఇస్తామని కెసిఆర్ ప్రభుత్వం పేద ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనా లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్ట్ లను కూడా భర్తీ చేయలేదని విమర్శించారు. అదే కాంగ్రెస్ ప్రభుత్వం లో డీఎస్సీ పరీక్షలు నిర్వహించి 55 రోజుల్లో ఫలితాలు విడుదల చేసి 11062 పోస్టులను భర్తీ చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది అన్నారు. అదే సందర్భంలో రాష్టంలో 28 ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ మంజూరు చేసి ఏక కాలంలో సుమారు 3వేల కోట్లతో నిర్మాణం చేయటానికి శంకుస్థాపణ చేశారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నదని చెప్పారు.

జేజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్మికులకు చీరల పంపిణీ

ట్రస్ట్ చైర్మన్ జర్రిగల జ్ఞానేశ్వర్

చౌటుప్పల్,అక్టోబర్ 11(నిజం చెపుతాం):

చౌటుప్పల్ మండల కేంద్రం లో జేజేఆర్ ఫౌండేషన్ మరియు జేజేఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ జుర్రిగల జ్ఞానేశ్వర్ విజయదశమిని పురస్కరించుకునితన ట్రస్ట్ కార్యాలయంలో 40 మంది చౌటుప్పల్ మున్సిపాలిటీ పారిశుద్ధ కార్మికులకు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చౌటుప్పల్ మున్సిపాలిటీలో పరిశుభ్రత కోసం తమ ఆరోగ్యాలను పణంగా పెట్టి పారిశుద్ధ కార్మికులు నిత్య శ్రామికులని అలాంటివారికి విజయదశమి పండుగ సందర్భంగా చీరలు పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు,పరిశుభ్రతకు నిత్యం కృషి చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

46వ వార్డు నెహ్రూనగర్‌లో దుర్గామాత నవరాత్రుల సందర్భంగా అన్నదాన కార్యక్రమం విజయవంతం

ముఖ్య అతిథిగా టూ టౌన్ సీఐ నాగరాజు

మిర్యాలగూడ అక్టోబర్ 11 (నిజం న్యూస్)

మిర్యాలగూడ: 46వ వార్డు నెహ్రూనగర్‌లో దుర్గామాత నవరాత్రుల సందర్భంగా బీసీ సెల్ జిల్లా నాయకులు శిఖిలాంబట్ల ప్రవీణ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టూ టౌన్ సీఐ నాగరాజు విచ్చేశారు. సీఐ నాగరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ, "మిర్యాలగూడ పట్టణ ప్రజలకు దసరా శుభాకాంక్షలు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, శాంతియుతంగా పండుగ జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను," అని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ముదిరెడ్డి నరసన్న, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వరుణ్, స్థానిక ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినందుకు వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేసిన బీసీ సెల్ నాయకులు శిఖిలాంబట్ల ప్రవీణ్, "ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ, మనసుల్ని ఆనందపరుస్తూ ముందుకు వెళ్లాలని" అన్నారు.

మహారాష్ట్రలోని తోల్జాపూర్ తుల్జాభవని ని దర్శించుకున్న అడవిదేవులపల్లి మండల కాంగ్రేస్ నాయకులు కొర్ర అశోక్ నాయక్

అడవిదేవులపల్లి: అక్టోబర్ 11(నిజం న్యూస్)

అడవిదేవులపల్లి మండలం జిలకరకుంటతండా గ్రామస్థులతో కలిసి బంజారా ఆరాధ్యదైవం కోరిన కోర్కెలు తీర్చే మహారాష్ట్రలోని తుల్జా భవానిని అడవిదేవులపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకుడు కొర్ర అశోక్ నాయక్ దర్శికోవడం జరిగింది. గ్రామ పెద్దలు,మహిళలు భక్తిశ్రద్ధలతో ప్రతి దసరా నాడు అమ్మవారి అశ్శిసులకై మహారాష్ట్ర బయలుదేరి నైవేద్యం సమర్పించిన అనంతరం తిరిగి సొంత ఊరిలో దసరా నిర్వహించుకోవడం జరుగుతుందని గ్రామస్తులు అన్నారు. వారితో పాటు మాజీ ఉప సర్పంచ్ హుస్సేన్,మాజీ %వీుజ% లక్ష్ముడు నాయక్, హతి రాం,శ్రీరాములు,మోతిలాల్ బావోకి,శంకర్,శివ,ప్రసాద్,హరి తదితరులు ఉన్నారు.

కృష్ణ వేణి , సాయి కీర్తన లకు మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, నాగలక్ష్మి దంపతుల ఘన సన్మానం

మిర్యాలగూడ అక్టోబర్ 11 (నిజం న్యూస్)

శాంతినగర్ వాస్తవ్యులు యాద కృష్ణ వేణి భర్త సాగర్, జైమిని సాయి కీర్తన తల్లి శ్రీదేవి ఇటీవల స్కూల్ అసిస్టెంట్ పోస్టు సాధించడం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరుమల మరియు నాగలక్ష్మి దంపతులు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా తిరునగర్ భార్గవ్ మాట్లాడుతూ, "కొలువులు సాధించిన ప్రతి వ్యక్తికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. వారి సాధన ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం." అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు: వార్డు కౌన్సిలర్ సాధేఖాబేగం ఖాదర్, అశోక్, ఎంఎన్ఆర్ పిఎన్బి ఫౌండేషన్ సభ్యులు వినయ్, రాజశేఖర్ మరియు ఇతరులు.

బీసీ కులగణనపట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం చారిత్రాత్మకం: జూకంటి ప్రవీణ్ కుమార్

రాజాపేట,అక్టోబర్11(నిజంచెపుతాం)

తెలంగాణ రాష్ట్రం లో సమగ్ర కులగణన చేపట్టాడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు జిఓ నంబర్ 18 ను విడుదల చేస్తూ సమగ్ర కులగణను ప్రణాళిక శాఖ,ప్లానింగ్ డిపార్టుమెంట్ ద్వార 60 రోజుల్లో చేపట్టాలని జీవో లో స్పష్టంగా పేర్కొంది. కాగా కులగణన పై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జీవో విడుదల చేయడం పట్ల బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. బీసీల ఆకాంక్షలను గౌరవించి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల యావత్ బీసీ సమాజం స్వాగతిస్తుందన్నారు.

కులగణన చేపట్టడానికి రాష్ట ప్రభుత్వం జీవో నెంబర్ 18 జారీ చేయడం హర్షనీయం

ఇది బీసీల పోరాట విజయంగా బావిస్తున్నాం

ఇచ్చిన మాటకు కట్టుబడి కులగణనకు నిర్ణయించిన సీఎం రేవంత్ కు ధన్యవాదాలు

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్

ZEE
NEWS 36
i NEWS
hmtv
RAJ NEWS
MAHAA NEWS
9
BIG TV
6 TV
TR9 NEWS

మిర్యాలగూడ అక్టోబర్ 11 (నిజం న్యూస్)

తెలంగాణ రాష్ట్రంలో వచ్చే 60 రోజుల్లో సమగ్ర కులగణన చేపట్టాలని ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 18 ను జారీ చేయడం పట్ల బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఒక ప్రకటనలో హర్ష వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన మాటకు కట్టుబడి 60 రోజుల్లోనే కులగణన చేపట్టడానికి ప్లానింగ్ డిపార్మెంట్ ను ఎంచుకోవడాన్ని స్వాగతిస్తున్నామని ఆయన అన్నారు .ఇది బీసీల పోరాట విజయంగా భావిస్తున్నామన్నారు. సమగ్ర కులగననకు జీవో విడుదల చేయడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి సమస్త బీసీ సమాజం తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగే కులగణను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

దుర్గమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

అన్నదాన మహాదానం.

కోదాడ, అక్టోబర్ 11 (నిజం చెపుతాం)

కోదాడ పట్టణంలోని రామాలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారి వద్దప్రత్యేక పూజలు నిర్వహించి,అన్నదానం ప్రారంభించిన కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ శ్రీ దుర్గా మాత ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని రామాలయం ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి,అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవీ నవరాత్రి ఉత్సవాలను ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. అన్ని వర్గాల ప్రజల అత్యంత భక్తి శ్రద్ధలతో పండుగ నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. దేవి నవరాత్రి ఉత్సవాలను ప్రజలంతా శాంతి సౌభ్రాతృత్వాలు వెల్లి విరిసేలా,ఆనందంతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఎవరెన్ని ఆటంకాలు సృష్టించినా వాటిని దుర్గామాత దీవెనలతో అధిగమిస్తూ, ప్రజలందరూ తలపెట్టిన కార్యాలు నిర్విఘ్నంగా కొనసాగేలా, సుఖ శాంతులతో జీవించేలా, కోదాడ నియోజకవర్గ ప్రజలందరికీ ఆ దుర్గామాత దీవెనలు అందాలని మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, పట్టణ పుర ప్రముఖులు, టిఆర్ఎస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలోఘనంగా లక్ష కుంకుమార్చన

హుజూర్ నగర్ అక్టోబర్ 11 నిజం చెపుతాం

పట్టణంలోని రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు లక్ష కుంకుమర్చన కార్యక్రమాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతిరోజు జరుగుతున్న కుంకుమార్చనలో మహిళలు పాల్గొనగా చివరి రోజు యుక్తవయసు యువతులు అమ్మవారికి కుంకుమార్చన చేశారు. ఈ సందర్భంగా సేవాసమితి భవనంలో అభిషేకాలు అర్చనలు తీర్థ ప్రసాద వినియోగాలు తదితర కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమాల్లో సుబ్రహ్మణ్య శర్మ, రామకృష్ణ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

మూడు రోజులు గా ఎక్సయిజ్ దాడులు

హుజూర్ నగర్ అక్టోబర్ 11 నిజం చెపుతాం

వివరాలుజిలి (06) ద్విచక్ర వాహనాలు స్వాధీనంలి 230 కిలోల బెల్లం

లి 20 కిలోల పటిక మరియులి 50 లీటర్ల నాటు సారా స్వాధీనం

చింతలపాలెం మండలం ఎల్లకుంట తండా కి చెందిన ధరావత్ చంటి అను వ్యక్తి తన ద్విచక్రవాహనం హీరో హెచ్ఎఫ్ డీలక్స్ పై సుమారు 80 కిలోల బెల్లం మరియు 10 కిలోల పట్టిక తరలిస్తూ ఉండగా బెల్లం మరియు పట్టిక తో పాటు వాహనం ను రామాపురం వద్ద సీజ్ చేయడమైనది. నిందితుని పై కేసు నమోదు చెయడమైనది.

చింతలపాలెం మండలం ఎల్లకుంట తండాకి చెందిన గుగులోతు గోపి అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనం హీరో హెూండా సీడీ 100 %బూ% పై 100 కిలోల బెల్లం మరియు 10 కిలోల పట్టిక ను తరలిస్తూ ఉండగా బెల్లం మరియు పట్టికతో పాటు వాహనం ను గుడి మల్కాపురం వద్ద సీజ్ చేయడ మైనది. నిందితుని పై కేసు నమోదు చెయడమైనది.

మట్టంపల్లి మండలం పాత దోనబండ తండాకు చెందిన బాణోతూ పీక అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనం హీరో స్ప్లెండర్ ప్లస్ పై 8 లీటర్ల సారా ను తరలిస్తుండగా తుమ్మ్లల తండా వద్ద సీజ్ చేయటం అయినది నిందితుని పై కేస్ నమోదు చేయడమైనది.

మట్టంపల్లి మండలం కాలవపల్లి తండా కు చెందిన బుక్య తేజ అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనం హీరో స్ప్లెండర్ ప్లస్ పై 12 లీటర్ల సారా ను తరలిస్తుండగా పెద్దవీడు వద్ద సీజ్ చేయటం అయినది కేస్ నమోదు చేయడమైనది. చింతలపాలెం మండలం నక్కగూడెం తండా కు చెందిన రూపవత్ వెంకటేష్. అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనం హీరో హెూండా పేషన్ ప్లస్ పై 14 లీటర్ల సారా ను తరలిస్తుండగా పెద్దవీడు సీజ్ చేయటం అయినది కేస్ నమోదు చేయడమైనది. గరిడేపల్లి మండలం శీత్ల తండా కు చెందిన గుగులోతు శ్రీను అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనం హీరో హెూండా స్ప్లెండర్ ప్లస్ పై 10లీటర్ల సారా తరలిస్తుండగా కలమలచెరువు వద్ద సీజ్ చేయటం అయినది మరియు కేస్ నమోదు చేయడమైనది. ఈ దాడుల్లో ఎస్సై దివ్య జగన్ వెన్నెలసిబ్బంది రుక్మ రెడ్డి నాగయ్య , జయరాజు, ధనుంజయ్, నాగమణి నాగరాజు, రవి,బాలు, నవీన్ పాల్గొన్నారు.

శ్రీ విజయదుర్గ ఆలయంలో లోక రక్షక చండి సప్తశతి హెూమం

.మహిషాసుర మర్దిని గా అమ్మవార

నేరేడుచర్ల అక్టోబర్ 11(నిజం చెపుతాం న్యూస్):

దేవి శరన్నవరాత్రి మహెూత్సవాల్లో భాగంగా 9వ రోజు శుక్రవారం అమ్మవారిని శ్రీ మహిషాసుర మర్ధని దేవిగా అలంకరించి లోక రక్షక చండీ సప్తశతి హెూమాన్ని నిర్వహించారు, సప్తశతిని ప్రసన్నం చేసుకోవడానికి గ్రహాల అనుకూలతకు భయభీతనలు పోవడానికి శత్రుసంహారానికి శత్రువులపై విజయం సాధించడానికి నిర్వహించే చండీ సప్తసది హెూమాన్ని ఆలయ పూజారి మొలుగు శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలో 700 మంత్రాలతో కూడిన సప్తసతిని పారాయణం చేసి చండి హెూమాన్ని నిర్వహించారు, ఆలయ ఆవరణలో నిర్మించిన హెూమా గుండాల చుట్టూ భక్తులు కూర్చుని హెూమాలు చేయడంతో ఆలయ మొత్తం భక్తులతో కిటకిటలాడింది, మహిషాసుర మర్దిని అలంకరణలో ఉన్న అమ్మవారిని అత్యధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు, ఈ హెూమంలో ఎస్ఐ రవీందర్ దంపతులు, ఆలయ కమిటీ చైర్మన్ కొణతం ఆదిరెడ్డి, అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగండ్ల శ్రీధర్, కోశాధికారి రాచకొండ రామ్మోహన్ రావు, ఉపాధ్యక్షుడు కే.సురి బాబు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పిఆర్టియు రాష్ట్ర కమిటీ సభ్యులుగా మండల ఉపాధ్యాయులు

పెన్ పహాడ్ అక్టోబర్ 11 నిజం చెబుతాం:

పిఆర్టియు రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర కమిటీలో పొందిన మండలానికి చెందిన వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న వారు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా నెమ్మని వెంకటేశ్వర్లు, యరగాని లింగయ్య, మామిడి వెంకటయ్య, ఎండి జమాల్ షరీఫ్, కొనుగంటి గవాస్కర్ రెడ్డిలు ఎన్నిక కాగా, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కొచ్చర్ల ప్రభాకర్, యర్రంశెట్టి రవీందర్, రాచూరి కృష్ణయ్య, రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన బొమ్మిడి కృష్ణయ్యలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వీరి ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు తంగేళ్ల జితేందర్ రెడ్డి, తీగల నరేష్ కు ధన్యవాదాలు తెలిపి, రాష్ట్ర పదవులు పొందిన వారికి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు సంధ్యాల వినోద్, నల్ల శ్రీనివాసులు శుభాకాంక్షలు తెలియచేశారు.

జాన్ పహాడ్ గ్రామంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహా అన్నదానం

పాలక వీడు అక్టోబర్ 11 (నిజం చేపుతాం న్యూస్):

పాలకీడు మండలం జాన్ పహాడ్ గ్రామంలో దుర్గా దేవి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా శుక్రవారం దుర్గా దేవి అమ్మవారు నేడు మహిషాసుర మర్ధిని రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా అమ్మవారి కి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎన్.వి సుబ్బారావు ఆధ్వర్యంలో అమ్మ వారి కి విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ భూక్యా గోపాల్ నాయక్, జిల్లా నాయకులు మాలోత్ మోతిలాల్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహారావు పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ దుర్గా దేవి ఆశీస్సులతో మండల ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలతో పాడి పంటలతో సుఖ సంతోషాలతో విలసిల్లాలని కోరారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుర్గాదేవి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో,సుఖ సంతోషాలతో విలసిల్లాలని వారు కోరుకున్నారు.ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు,జిల్లా నాయకులు సైదా నాయక్,మహిళ నాయకురాలు జ్యోతి,ఉమ యూత్ నాయకులు శ్రీకాంత్, సుబ్బు గౌడ్,శేషు,రమేష్ గ్రామ పెద్దలు కోటయ్య తదితరులు పాల్గొన్నారు

కనకదుర్గ నవరాత్రాల సందర్భంగా తొమ్మిదవ రోజు శివాజీ నగర్ లో అన్నదాన కార్యక్రమం.

రమావత్ పాండు నాయక్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో.

నేరేడుచర్ల అక్టోబర్11 /(నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని శివాజీ నగర్ లో భవాని యూత్ ఆధ్వర్యంలో కనకదుర్గ అమ్మవారి నవరాత్రులు .తొమ్మిదో రోజు భాగంగా ఈరోజు రమావత్ పాండు నాయక్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శివాజీ నగర్ లో మహ అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై రవీంద్ర నాయక్ నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ బచ్చులకూరి ప్రకాష్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి హుజూర్నగర్ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకుడు సరి కోప్పుల నాగేశ్వరరావు తొమ్మిదో వార్డ్ కౌన్సిలర్ లలితా భరత్ రెండో వార్డ్ కౌన్సిలర్ ర ణపంగ నాగయ్య ప్రముఖుల గుండ్రెడ్డి ప్రభాకర్ రెడ్డి భవాని యూత్ కమిటీ సభ్యులు ఇంజమూరి శ్రీకాంత్ శేఖర్ విజయ్ ఒగ్గు రామకృష్ణ ఇంజమూర్ చిన్న శ్రీకాంత్ నాగరాజు చంద్రయ్య సైదులు నాగయ్య అమరారపు కార్తీక్ శ్రీనివాస్ భవాని యూత్ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అన్నారం లో అన్న ప్రసన్న కార్యక్రమాన్ని ప్రారంభించిన తూముల సురేష్ రావు

పెన్ పహాడ్ అక్టోబర్ 11 నిజం చెబుతాం:

మండల పరిధిలోనాగులపాటి అన్నారం గ్రామం లో బొడ్రాయి సెంటర్ వద్ద కనకదుర్గ దేవి నవరాత్రోత్సవాల సందర్భంగా అన్నదానం కార్యక్రమం ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ పెన్ పహాడ్ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావ్ ఈ సందర్భంగా ఆయన అన్ని దానముల కన్నా అన్నదానం మహా గొప్పదని ప్రతి ఒక్కరూ స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి దుర్గాభవాని ఆశీర్వాదాలు పొందాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమం లో కమిటీ నిర్వాహకులు నకిరేకంటి వెంకన్న కేకే, లక్ష్మి నారాయణ చారీ బాదే శ్రీనివాస్ గ్రామ శాఖ అధ్యక్షులు బొమ్మకంటి కృష్ణ, చెరుకు ఉపేందర్,నెమ్మని సందీప్,తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మమ్మ మరణం కుటుంబానికి తీరని లోటు తూముల సురేష్ రావు

పెన్ పహాడ్ అక్టోబర్ 11 నిజం చెబుతాం:

మండల పరిధిలో నాగులపాటి అన్నారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలంచెర్వు సౌదయ్య తల్లి కలంచెర్వు లక్ష్మమ్మ భౌతికదేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ పెన్ పహాడ్ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావ్ లక్ష్మమ్మ మరణం కుటుంబానికి తీరని లోటని వారన్నారు ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షులు బొమ్మకంటి కృష్ణ, చెరుకు ఉపేందర్, ముత్తినేని శ్రీనివాస్, రామధండు సైదులు తదితరులు పాల్గొన్నారు

మతం పేరుతో రాజకీయాలు చేస్తే సిపిఐ చూస్తూ ఊరుకోదు..

CPI
సమావేశం
కమ్యూనిస్టు

.....మతోన్మాదం అభివృద్ధి నిరోధకుల సృష్టి

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 11:దేశ ఐక్యతకు, సమగ్రతకు అతిపెద్ద ప్రమాదాల్లో మతోన్మాదం ఒకటని దీనిని ప్రజలందరూ గమనించాలని నేటి పాలకులు మతం పేరుతో రాజకీయం చేస్తున్నారని దీనిపై సిపిఐ రాజకీయ సైదాంతిక సాంస్కృతిక సామాజిక పోరాటం కొనసాగిస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆయిల్ ,క్లాత్ ,ఆర్టీసీ సెక్షన్ల సిపిఐ శాఖ సమావేశం బల్లిన రాము అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మధు మాట్లాడుతూ మతోన్మాదం అభివృద్ధి నిరోధికుల సృష్టి అని అది దేశ రాజకీయాల లౌకిక స్వభావాన్ని తునాతునకలు చేస్తుందని మధు అన్నారు. 2002లో ముస్లిం మైనార్టీలకు వ్యతిరేకంగా గుజరాత్ సామూహిక హత్యాకాండ సంఘ్ పరివార్ ఆచరిస్తున్న మతోన్మాద ఎజెండా వికృత రూపాన్ని మనకు బట్టబయలు చేసిందని మధు తెలిపారు. లౌకికవాదం భారతదేశ నిర్దిష్ట మైనదని నిజమైన నిలకడైన లోకృతత్వం అంటే అర్థం మతాన్ని రాజకీయాలనుండి రాజ్యం నుండి వేరు చేయడం అని ఆయన అన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో, లౌకికవాదం ను పరిరక్షించడంలో సీపీఐ శ్రేణులు కృషి చేయాల్సిన అవసరముందన్నారు బీజేపీ నుండి దేశాన్ని కాపాడేందుకు మనం నడుంబిగించాలని పేర్కొన్నారు. ఈ సమావేశములో జట్ల సంఘు అధ్యక్షులు సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కె రాంబాబు, నగర కార్యదర్శి వి కొండలరావు, జట్ల సంఘము కార్యదర్శి సప్పా రమణ, దేముడు బాబు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు

బేతి కన్నయ్య నల్లగొండ విభాగ్

శారీరఖ్ ప్రముఖ్.

నేరేడుచర్ల అక్టోబర్ 11 (నిజం చెపుతాంన్యూస్):

దేశం కోసం పనిచేసే స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అని నల్గొండ విభాగ్ శారీరఖ్ ప్రముఖ్ బేతి కన్నయ్య అన్నారు .

సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పట్టణంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలు శ్రీ విజయ దుర్గా దేవి ఆలయం ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ సమాజం ఐక్యత కోసం దేశ రక్షణ కోసం డాక్టర్ హెడ్గేవార్ మహారాష్ట్ర నాగపూర్ పట్టణంలో 1925న విజయదశమి రోజున రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపించారని చెప్పారు. . శ్రీ సరస్వతి శిశు మందిర్ ఆవరణ నుండి ప్రారంభమైన పద సంచలన్ పట్టణ పురవీధులలో నుండి శ్రీ విజయ దుర్గా దేవి ఆలయానికి చేరుకున్నది. ఈ కార్యక్రమంలో సూర్యాపేట సంఘ చాలక్ అంకతి అప్పయ్య, ముఖ్య అతిథి మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణ రెడ్డి

మెట్టు వేణుగోపాల్ రెడ్డి, రాచకొండ కోటేశ్వరరావు, కొణతం సీతారాంరెడ్డి, రాచకొండ శేఖర్, గంట సంపత్, సంకల మద్ది, సపావత్ రాము ,సత్యనారాయణ రెడ్డి, తాళ్లూరి రమేష్ ,తాటికొండ శ్రీనివాస్ రెడ్డి, నోముల మల్లేశం,గెల్లి శ్రీనివాస్, మాశెట్టి మోహన్, నీల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

పార్టీ చిహ్నాలతోచేనేత వస్త్రాల తయారీ



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (కపిలేశ్వరం)అక్టోబర్ 11..నిజం చెపుతాం న్యూస్..

కపిలేశ్వరం మండలం నేలటూరుకి చెందిన చేనేత కార్మికుడు రుద్రాక్షల పుల్లాజీ చేనేత ప్రక్రియలో వినూత్న ప్రయత్నం చేసారు.తెలుగుదేశం జనసేన పార్టీ చిహ్నాలతో చేనేత వస్త్రాలను మగ్గం పై తయారు చేసారు.ఈ సందర్బంగా పుల్లాజీ మాట్లాడుతూ... తాను గత 3 దశాబ్దాలుగా చేనేత పని లో ఉన్నానని పేర్కొన్నారు. తనకు 18సంవత్సరాల వయసు నుండే చేనేత నైపుణ్యం అబ్బిందని తెలిపారు. అయితే రానురాను చేనేతకు ఆదరణ తగుతున్నదని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ నేపథ్యంలో జీవనోపాధికి ఇబ్బంది చాలా అవుతుందని,అందుకే కొత్త ప్రయత్నంగా ఈ విధంగా వస్త్రాల తయారీ చేపట్టినట్లు తెలిపారు. ఎవరైనా ఆసక్తి గలవారు తనను 8247803434. ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదిచగలరని తెలిపారు.ఉత్తమ నాణ్యత, నైపుణ్యతతో కూడిన వస్త్రాలు తమ వద్ద ఉంటాయని పుల్లాజీ తెలిపారు.

జలజీవన్ ప్రతి ఇంటికి తాగునీరు

- **జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాసరావు**
- **సానిగూడెం అవగాహన కార్యక్రమం**

ఏలూరు అక్టోబర్ 11(నిజం పత్రిక ప్రతినిధి): ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ ఇచ్చి తాగు నీటిని అందజేయాలన్న లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళికతో ఎందుకు వెళ్తున్నాయని జల జీవన్ మిషన్ ఏలూరు జిల్లా కోఆర్డినేటర్ అంగరాకుల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం దెందులూరు మండలం సాని గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఆయన గ్రామ ప్రజలకు తాగునీటి (జే ఎం ఎం) పథకంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జల జీవన్ మిషన్ పథకం ద్వారా గ్రామంలో ప్రతి కుటుంబానికి తాగునీటి సౌకర్యం కల్పించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాయి అన్నారు. ఇటీవల గ్రామాల్లో పల్సర్ సర్వే చేయించి తాగునీటి కొళాయి సదుపాయం లేని ఇళ్లను గుర్తించడం జరిగిందన్నారు. నిబంధనల ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు రోజుకు 40 లీటర్ల నీటిని అందించాల్సి ఉందని, వేసవికాలంలో అయితే 15 లీటర్ల తాగునీరు ఇవ్వాల్సి ఉందన్నారు.ఈ పథకం 2027 వరకు ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో నీటి యొక్క ఆవశ్యకత,నీటి పొదుపు గురించి, జల జీవన్ మిషన్ కింద లభ్యమయ్య పథకాలు ఏ విధంగా వినియోగించుకోవాలి అనే అంశంపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సన్నీ పల్లి విష్ణు,మాజీ సర్పంచ్ ఎలమర్తి శ్రీనివాసరావు, సచివాలయం కార్యదర్శిఎన్ రవికిషోర్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ భార్గవ్,హెల్త్ వర్కర్లు, అంగన్వాడి సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వీరభద్రుని గద్దెలో అమ్మవారికి వెండి వితరణ

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 11: గోకవరం శ్రీ వీరభద్రుని గద్దెలో కనకదుర్గ అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు పూజా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, కుంకుమ పూజలు చేస్తున్నట్లు పండితులు తెలిపారు. అమ్మవారికి భక్తులు వెండి వస్తువులు వితరణ చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. జగ్గంపేట వాస్తవ్యులు కాకి కృష్ణమూర్తి, ముమ్మిడివరపు గొల్లబాబు వియ్యంకుడు 100 గ్రాములు వెండిని ఇచ్చినట్లు తెలిపారు. పెద్దాపురం వాస్తవ్యులు అద్దేపల్లి వీర వెంకటరావు ముమ్మిడివరపు గొల్లబాబు అల్లుడు 200 గ్రాములు వెండిని ఇచ్చినట్లు వివరించారు. పసుమర్తి మరిడి రాజు శ్రేష్ట కలెక్షన్స్ పంచ హారతి 110 గ్రాములు అమ్మవారికి ఇచ్చినట్లు తెలిపారు. గోకవరంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో 800 గ్రాముల వెండి కుందెలను పూజల నిర్వహణకు అమ్మవారికి అందచేశారని తెలిపారు.

ప్రత్యేక కౌంటర్ల ద్వారా వంట నూనెలు అమ్మకాలు

నిజం న్యూస్(పొన్నూరు ప్రతినిధి)11- అక్టోబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు పట్టణంలోని రైతు బజార్లో శుక్రవారం ప్రత్యేక కౌంటర్ల ద్వారా నిత్యవసర సరుకులు వంట నూనెలు తక్కువ ధరలకు విక్రయాలు ప్రారంభించారు. డిప్యూటీ తహసిల్దార్ ప్రశాంతి పాల్గొని కౌంటర్లను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ధరల నియంత్రణలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు పామాయిల్, సన్ ఫ్లవర్ ఆయిల్ తక్కువ ధరలకు విక్రయిస్తున్నట్లు పేర్కొన్నారు. కూటమి సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

మహిశాసుర మర్దనిగా మామిడాడ మణికంఠ ఆలయంలో లోకమాత దుర్గమ్మ

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 11:కాకినాడ జిల్లా, పెదపూడి మండలం, గొల్లల మామిడాడ శ్రీ మామిడాడ మణికంఠ స్వామి దేవస్థానంలో వేంచేసి ఉన్న జగన్మాత 9వ రోజు మహిషాసుర మర్దనిగా భక్తులను అనుగ్రహించింది. ఈ సందర్భంగా దుర్గా నవమి శుక్రవారం కావడంతో భక్తులు అమ్మవారికి విశేష కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించి ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు సత్తి భగవాన్ రెడ్డి మాట్లాడుతూ మహిషాసుర మర్దిని కావడంతో భక్తులు ఆలయానికి తండోపతండాలుగా విచ్చేసారని, వారందరికీ ఏటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేశామని భగవాన్ రెడ్డి తెలిపారు. విజయదశమి రోజున అమ్మవారికి రాజరాజేశ్వరి అలంకారంతో భక్తులకు కనువిందు చేయనున్నట్లు, అనంతరం ఆలయంలో సమీ పూజ నిర్వహించడం జరుగుతుందని, భక్తులు పాల్గొని అమ్మ అనుగ్రహం పొందాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో డి ఆర్ కే గురుస్వామి, గుండా బత్తుల వీరబాబు గురుస్వామి, మామిడాడ మణికంఠ అభివృద్ధి కమిటీ సభ్యులు, భవానీలు, భక్తులు పాల్గొన్నారు.

జర్నలిస్టులపై దాడులకి తెగబడే వారికి హెచ్చరిక..

JOURNALISM IS NOT A CRIME
STOP HARASSMENT OF JOURNALISTS

జర్నలిస్టుల సంరక్షణ కోసం అమలులోకి రానున్న కొత్త చట్టం

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్11:రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంరక్షణ కోసం కొత్త చట్టాన్ని రూపొందించింది...సుప్రీంకోర్టు కూడా జర్నలిస్టులపై దాడులు జరిగితే సహించేది లేదంటూ పలు సెక్షన్ కింద కేసు నమోదు చేయాలంటూ తీర్పుని ఇవ్వటం జరిగింది... ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రాష్ట్రంలో జర్నలిస్టులపై అసభ్యకర కామెంట్స్ చేసిన దాడులకి తెగబడిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవంటూ హెచ్చరిక జారీ చేసింది...ముఖ్యమంత్రి చెప్పినా కూడా కొన్ని ప్రాంతాల్లో జర్నలిస్టులపై దాడులు కామెంట్స్ జరుగుతున్న క్రమంలో కొన్ని జర్నలిస్టు సంఘాలు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కలవనున్నట్లు విశ్వసనీయమైన సమాచారం...!

విజ్ఞాన్స్ యూనివర్సిటీను సందర్శించిన జింబాబ్వే ప్రతినిధులు

నిజం న్యూస్(పొన్నూరు ప్రతినిధి)11- అక్టోబర్

గుంటూరు జిల్లా, చేబ్రోలు భారత్%-%జింబాబ్వే దేశాల మధ్య అకడమిక్, పరిశోధనలు, అగ్రికల్చర్ రంగం విభాగంలో టెక్నాలజీతోపాటు పరస్పర అవగాహన సంబంధాలు మరింత బలోపేతం కానున్నాయని భారతదేశంలో జింబాబ్వే రాయబారి స్టెల్లా నొకోమో అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో జరిగిన ఈ కార్యక్రమంలో అకడమియాతో పాటు దౌత్యపరమైన అంశాల గురించి శుక్రవారం ఆమె చర్చించారు. ఈ సందర్భంగా జింబాబ్వే రాయబారి స్టెల్లా నొకోమోతో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, వివిధ విభాగాల డీన్లు, అధిపతులతో ప్రత్యేక సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జింబాబ్వే రాయబారి స్టెల్లా నొకోమో మాట్లాడుతూ విద్య, పరిశోధనలతో పాటు సాంస్కృతిక మార్పిడి, అగ్రికల్చర్ టెక్నాలజీ, పరస్పర సహకార అవకాశాల అన్వేషణ వంటి అంశాల గురించి చర్చించారు. ఉమ్మడిగా కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా ఇరువురి మధ్య భాగస్వామ్యం పటిష్టమవ్వడంతో పాటు విద్యాపరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చన్నారు. దీని ద్వారా విద్యార్థులకు, అధ్యాపక సిబ్బందికి అపారమైన ప్రయోజనాలు చేకూరుతాయని వెల్లడించారు. అనంతరం యూనివర్సిటీలోని రోబోటిక్, త్రీడీ ప్రింటింగ్ ల్యాబ్, అగ్రికల్చర్ ఫామ్, తదితర డిపార్ట్మెంట్లను సందర్శించారు. యూనివర్సిటీలో ఉన్న 152 మంది జింబాబ్వే విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమై వారికి అందిస్తున్న వసతులపై సంతోషం వ్యక్తం చేశారు. వచ్చే సంవత్సరం మరింతమంది విద్యార్థులను విజ్ఞాన్ యూనివర్సిటీలో చేర్పించడానికి సముఖతను వ్యక్తం చేశారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ స్టూడెంట్స్, ఫ్యాకల్టీ ఎక్స్చేంజ్, అకడమిక్, పరిశోధన, కన్సల్టెన్సీ, ఎంటర్ప్రెన్యూర్షిప్ ప్రోగ్రామ్స్ను అభివృద్ధి చేసుకోవడానికి అవగాహన ఒప్పందం చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. వీటితో పాటు జాయింట్ మాస్టర్స్, పీహెచ్డీ ప్రోగ్రామ్స్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్లకు కూడా కృషి చేయాలని కోరారు. రాబోయే కాలంలో ఇరుదేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడంతో పాటు సరికొత్త టెక్నాలజీ, ఇండస్ట్రీ, అకడమియా ప్రోగ్రామ్స్ను రూపొందిచడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. అనంతరం ముఖ్య అతిథిని విజ్ఞాన్స్ యూనివర్సిటీ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణం, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాయలసీమ బలిజ సంఘం ఆధ్వర్యంలో వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం

నిజం చెప్పుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్ 11:

అనంతపురం శ్రీనివాస నగర్ బాలాజీ కళ్యాణ మండపం నందు రాయలసీమ బలిజ సంఘం అధ్యక్షన అధ్యక్షులు మున్నా నగర్ శంకరయ్య ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు,కమిటీ సభ్యులు, బలిజ కులస్తులు, మహిళలు సుమారుగా 2000 పైగా మంది పాల్గొనడం జరిగింది. కళ్యాణోత్సవం అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది

మహిషాసురమర్దిని అమ్మవారి దర్శనం..

నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)11- అక్టోబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు పట్టణం తెలగపాలెం రామమందిరంలో జరుగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం అమ్మవారు మహిషాసుర మర్దిని దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారిని దర్శించుకుంటే సర్వసుఖాలు కలుగుతాయని, ఈతి బాధలు తొలుగుతాయని భక్తుల విశ్వాసం. ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు.

పారిశుద్ధ కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ

నిజం చెప్పుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్ 11:

మున్నా నగర రమేష్ ఎక్స్ ఆర్టీసీ గౌరవ జిల్లా అధ్యక్షులు, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో అనంతపురం 21వ వార్డులో పారిశుద్ధ కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గురుమూర్తి, వలి, వంశీ, వినోద్ పాల్గొనడం జరిగింది

ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా..ఈవో సిహెచ్ నాగ మునేశ్వరరావు

ఏలూరు సెప్టెంబర్ 11(నిజం పత్రిక ప్రతినిధి): స్థానిక అగ్రహారంలో వేంచేసి ఉన్న శ్రీ జనార్ధన స్వామి, కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని ఆలయ కార్యనిర్వహణాధికారిగా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్ నాగ మునీశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనార్ధన స్వామి, కన్యక పరమేశ్వరి ఆలయంలో నెలకొన్న సమస్యలు అనకా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఉన్నతాధికారులకు ఎవరిస్తామన్నారు. జనార్ధన స్వామి ఆలయ ముఖద్వారం ప్రహరీ గోడ, ఆలయ ప్రధాన ద్వారం తలుపులు శిధిలమైన విషయం మీడియా ప్రతినిధులు ఆయన దృష్టికి తెగా ఆయన సమాధానం ఇస్తూ ఆలయ ముఖద్వారం ప్రహరీ గోడ తొలగించి దాని స్థానంలో గోడను పునర్ నిర్మించాలని భక్తులు కోరుతున్నారని తెలిపారు. ఒక ద్వారం గోడ పునర్ నిర్మించేందుకు, దాతల కోరుతున్నామన్నారు. దాతలు ముందుకు వస్తే గోడపై దశావతారాలను ఇంకే విధంగా చర్యలు కోరుతున్నారని, దాతలు ముందుకు వస్తే గోడను పునర్ నిర్మించేందుకు ఉన్నతాధికారుల అనుమతితో భక్తులు మనోభావాలు దెబ్బ తినకుండా ఆలయ భద్రతకు, చర్యలు చేపడతామన్నారు.

జిల్లా కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన జాతీయ స్థాయి పర్యవేక్షణ బృందం

పార్వతీపురం, అక్టోబర్ 11(నిజం చెపుతాం ప్రతినిధి) : కేరళ నుంచి వచ్చిన జాతీయ స్థాయి పర్యవేక్షణ బృందం (నేషనల్ లెవెల్ మోనిటరింగ్ టీమ్) జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ను శుక్రవారం క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ బృందం గత 8 రోజులుగా జిల్లాలోని 11 గ్రామ పంచాయతీలను సందర్శించి కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుతీరును క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేసింది. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి అభిప్రాయాలను సేకరించింది. జిల్లాలో పథకాల అమలుతీరు బాగుందని, పర్యవేక్షణ చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. తమ పర్యవేక్షణలో జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహాయ సహకారాలు అందించినందుకు బృందం సభ్యులు జిల్లా కలెక్టర్ కు ఈ సందర్బంగా ధన్యవాదాలు తెలిపారు.

ఆర్టీఓ అధికారులని దోపిడికి ప్రయత్నించిన ముద్దాయిలు అరెస్టు

ఆదోని అక్టోబర్ 10 (నిజం చెబుతాం)

ఈ నెల అక్టోబర్ 7వ తేదీన రాత్రి సుమారు 11:30 గంటల సమయంలో సుబీష్ వయస్సు 40 సం అనయాడి హౌస్, నైక్కన్ కూలి గ్రామం, వాజిహ్ కడావు మండల్, మొడపోక పోస్ట్, మలప్పురమ్ జిల్లా, కేరళ రాష్ట్రం నకు చెందిన లారీ డ్రైవరు తన క్లీనర్ అయిన వినోద్ తో కలిసి కేఎ 01 ఏజె 9676 రిజిస్ట్రేషన్ నంబర్ గల లారిలో తాండూర్ నుంచి నాపరాయిని లోడు చేసుకుని తిరిగి వెళ్తూ ఆదోని టౌన్ లోని కొత్త బ్రిడ్జ్ దగ్గరకు చేరుకోగా ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు రోడ్డు పై నిలబడి ఉండి లారీని ఆపి తాళాలు తీసుకుని, మేము ఆర్టీవో అధికారులమని, లారీ రికార్డ్స్ చెక్ చేయాలని చెప్పి బెదిరించి, సదరు బండి వదలాలంటే లక్ష రూపాయలు ఫోన్ పే చేయాలి అని డిమాండ్ చేయగా, అంత డబ్బు లేదు అన్నందుకు క్లీనర్ అయిన వినోద్ కు చెందిన ఫోను తీసుకొని కిందకు పడవేయగా, సెల్ ఫోన్ పగిలి డిస్ప్లే పోయినది అని వారిపై దౌర్జన్యం చేస్తూ చేతులతో చెంపమీద, మెడమీద కొడుతుండగా డ్రైవరు మరియు క్లీనరు వారి బారీనుండి తప్పించుకొనుటకు గట్టిగా కేకలు వేయగా, అటువైపుగా వెళ్ళే వారు వారి వద్దకు వచ్చు సరికి వారు అక్కడినుండి పారి పోయినారు అని డ్రైవర్ అయిన సుభీష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఒకటవ పోలీస్ స్టేషన్ సిఐ శ్రీ రామ్ పలు సెక్షల క్రింద కేసు నమోదు చేశారు %్రూ జతీ. చీశీ%. 105/2024 308(3),319(1),126(2),204,115(2),324(4) బి ఎన్ ఎస్ ఆఫ్ ఆదోని పోలీస్ స్టేషన్ కింద కేసు నమోదు చేసి విచారణ చేపట్టినారు. విచారణ లో బాగంగా శుక్రవారం సుమారు 11.40 గంటలకు, ఆదోని లోని తిమ్మారెడ్డి బస్టాండు వద్ద కర్నూలు ఎస్పీ ఆదేశాల మేరకు, ఆదోని డిఎస్పీ పర్యవేక్షణలో, సి ఐ శ్రీరాం ఈ కేసులో ముద్దాయిలు అయిన మాల అశోక్ కుమార్ వయస్సు 27 సం//లు, తండ్రి పేరు మాల వెంకన్న, ఇంటి నంబరు 21/515/118, అంబేద్కర్ నగర్, ఆదోని టౌన్ మరియు పొట్లపాడు వీరేష్, వయస్సు 28 సం//లు, ఇంటి నంబరు 5035-21-515-73, అంబేద్కర్ నగర్, ఆదోని టౌన్ వీరి పై కేసులో ముద్దాయిలుగా గుర్తించి అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు తెలిపారు.

28వ డివిజన్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు

ఏలూరు అక్టోబర్ 10 (నిజం పత్రిక ప్రతినిధి): ఏలూరు నగరపాలక సంస్థ 28వ డివిజన్ లో కార్పొరేటర్ తంగిరాల అరుణ సురేష్ శుక్రవారం డివిజన్ లో, పలు వార్డులు, సచివాలయం ఏరియాల్లో చెత్తకుండీ దగ్గర స్థానిక ప్రజలు ఇళ్లలో చెత్తంతా తీసుకొచ్చి రోడ్డుమీద పడవేసిన చెత్తను, ఇళ్లల్లో చెట్లు నరికి ఆ కొమ్మలను తీసుకొచ్చి చెత్త కుండి వద్ద పడవేసిన చెత్తను, వాహనదారులకు, పాదచారులకు ఇబ్బందులు కలవకుండా జెసిబి, ట్రాక్టర్ సాయంతో తొలగించారు.

పొన్నూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 258 దరఖాస్తులు స్వీకరణ...

నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)11-అక్టోబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు ఎక్సైజ్ ప్రొహిబిషన్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఆఖరి రోజుపొన్నూరు మున్సిపాలిటీ %+ు=/64- 18+ు= /65-26+ు=/66-19+ు= /67-20ుశ్శీుశ్రీ - 83,%పొన్నూరు రూరల్ %+ు= / 120- 15+ు= /121-13+ు= /122-11ుశ్శీుశ్రీ - 39,%కాకుమాను మండలం %+ు= /123-25+ు= /124-23ుశ్శీుశ్రీ -48,%పెదనంది పాడు మండలం %+ు= /125-30+ు= /126-29+ు= /127-29ుశ్శీుశ్రీ -88,ుశ్శీుశ్రీ% 258 దరఖాస్తులు స్వీకరించినట్లు సీఐ రమేష్ మీడియాకు తెలిపారు. ఈనెల 14వ తేదీన గుంటూరు విజ్ఞాన్ కళామందిరంలో జిల్లా కలెక్టర్ లాటరీ పద్ధతి ద్వారా నూతన మద్యం పాలసీ దుకాణాలను ప్రకటిస్తారని ఆయన తెలిపారు.

14 నుండి పల్లె పండుగ వారోత్సవాలు ప్రారంభం

ఎంపీడీవో చంద్రశేఖర రావు

నిజం న్యూస్(పొన్నూరు ప్రతినిధి)11-అక్టోబర్

గుంటూరు జిల్లా, పొన్నూరుఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ప్రభుత్వం పల్లె పండుగ వారోత్సవాలు నిర్వహించే ందుకు శ్రీకారం చుట్టినట్లు పొన్నూరు ఎంపీడీవో చంద్రశేఖర రావు తెలిపారు. అందుకు సంబంధించిన వివరాలను శుక్రవారంవివరించారు. 14న మాచవరం, ములుకుదురు, నండూ రు, 15న జూపూడి, బ్రాహ్మణ కోడూరు, గొల్లమూడి పాడు, 16న పచ్చలతాటిపర్రు, దొప్పలపూడి, మన్నవ, 17న తాళ్లపాలెం ఆరెమండ, గాయం వారి పాలెం, దండమూడి, 18న వల్లభరావు పాలెం, పెదపాలెం, సీతారాంపురం, ఉప్పరపాలెం, 19న ఉదయం జడవల్లి మధ్యాహ్నం కొండముది 20న ఉదయం వెల్లలూరు, మధ్యాహ్నం మామిళ్లపల్లి, మునిపల్లె గ్రామాలలో పల్లె పండుగ వారోత్సవాలు ఎంపీడీవో తెలిపారు. అన్ని శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

చిన్నజడుమురులో నూతన వాటర్ గ్రిడ్ ప్రారంభోత్సవం

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా (అక్టోబర్ 11)

అల్లూరి జిల్లా గూడెం కొత్తవీది మండలం సంకాడ పంచాయతీ పరిధిలోని చిన్నజడుమూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన వాటర్ గ్రిడ్ ను సర్పంచ్ నాగులమ్మ ప్రారంభించారు. మంచి నీటి సౌకర్యం లేక ఇన్నాళ్లు చాలా ఇబ్బందులు పడ్డామని అనేక వ్యాధులకు గురికావలసి వచ్చేదాని ఇకపై నుండి కొంతవరకు సురక్షిత నీరు అందుతుందని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో కార్యదర్శి అరుణ్ కుమార్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ పావని, గ్రామపెద్దలు దేశగిరి కృష్ణారావు, వలసన్నపడల్, లింగమూర్తి, కూటమి నాయకులు డి. చిట్టిబాబు, ఎల్. రాజారావు, దేశగిరి గోవింద్, సంజీవ్, ఊలం బాబురావు, ఎల్. గంగరాజు, %చీూచీ×ూ% (ఎన్ ఎస్ ఎన్ ఐ ఎస్)యోగ కోచ్ ఊలం ఈశ్వర్ రావు గారు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గున్నారు.

ఆదిపరాశక్తి రూపమే అమ్మవారు

దసరా శరన్నవరాత్రుల ప్రత్యేకతే వేరు

విజయవాడ,అక్టోబర్11 (నిజం చెబుతాం)

అణువుల నుంచి బ్రహ్మాండాల వరకూ వ్యాపించిన విశ్వరూపిణి, విజయ వినోదిని ఆదిపరాశక్తి. ఒకరు కాదు, ఇద్దరు కాదు.. అమ్మల రూపంలో సమస్త మానవాళిని పులకింపజేయడానికి ఆ జగజ్జననియే తరలి వస్తున్న శుభవేళయే దసరా శరన్నవరాత్రులు. ఆశ్వీయుజ మాసం తొలి రోజుల్లో జరిగే ఈ రెండు వేడుకల్లోనూ కోట్లాది మందితో ఆరాధనలు అందుకొనే దైవం ఒక స్త్రీమూర్తి కావడం విశేషం. ఆమెనే సకల జగముల నేలే జగదాంబ. ప్రతీ ఒక్క మానవ మాత్రునికీ అత్యంత విశిష్ఠమని చెప్పాలి. అమ్మవారిని రోజూ నిష్టగా పుల రూపాల్లో పూజించడంతో పాటు నైవేద్యాలు సమర్పించి ఆరదాధించడం ఈ పండగ ప్రత్యేకత. వర్షఋతువు తర్వాత వచ్చే శరదృతువు అంటేనే వెన్నెల కాచే చల్లని సమయం. దేవీ నవరాత్రులను కూడా ప్రతీ హైందవ సమాజమూ అత్యంత భక్తి ప్రపత్తులతో జరుపుకుంటుంది. ఎందుకంటే, దుర్గాదేవి , అమ్మల గన్న యమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ అన్నా.. ఎవరో కాదు, ఆ ఆదిపరాశక్తే. నమ్మిన వారికి, దైవిక సిద్ధాంతాన్ని ఆచరించే వారికి ఆమె అనేక రూపాలలో దర్శనమిస్తుంది. ఈ శక్తి కూడా అనేక రూపాలలో కనిపిస్తున్నది. అనంత విశ్వం మహాశక్తిపైనే ఆధారపడి ఉంది. భారతీయ ధర్మశాస్త్రాలు ప్రతీ స్త్రీమూర్తినీ శక్తికి ప్రతీకగా అభివర్ణించాయి. ఆ మాటకొస్తే అవి నారీమణులను పూజ్యనీయుల జాబితాలోకే చేర్చాయి. త్రిమూర్తులను, త్రిమాతలను, ఇంకా మొత్తంగా దేవతల గణాన్నందరినీ సృష్టించింది ఆదిపరాశక్తియే. ఒక్కమాటలో చెప్పాలంటే, ఆమెనే యావత్ సృష్టికి కర్త కర్మ క్రియ. కాబట్టి, సర్వశక్తులకూ కేంద్రస్థానం ఈ మహాశక్తి. సృష్టికర్త, సంరక్షకురాలు, దుష్ట వినాశనకారి సర్వం ఆమెనే అని దేవీ భాగవత పురాణం పేర్కొన్నది. ఏడు సింహాలతో కూడిన రత్నాల సింహాసనంపైన ఆదిశక్తి కూర్చుని ఉండడాన్ని త్రిమూర్తులు చూసినట్లు అందులో ఉందని వేదపండితులు చెప్తారు. ఆదిబీజమే (ఆదిపరాశక్తి) తనంతట తాను పురుషుడుగా, ప్రకృతి (స్త్రీ)గా విభజితమైనట్లు అష్టాదశ పురాణాలలో ప్రధానమైన బ్రహ్మ పురాణం తెలిపింది. దేవీ భాగవతం ప్రకారం శక్తిలోని శకు ఐశ్వర్యమని, క్తికి పరాక్రమమని అర్థం చెప్పారు. సృష్టి ఆరంభంలో ఒక్క దేవి మాత్రమే ఉందని, ఆమెయే

పండగల్లో దసరాకు విశిష్ట స్థానం !

హైదరాబాద్, అక్టోబర్11 (నిజం చెబుతాం)

దసరా హిందువుల ముఖ్యమైన పండుగ. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు పదవరోజు విజయ దశమి కలసి దసరా అంటారు. ఇది ముఖ్యముగా శక్తి ఆరాధనకు ప్రాధాన్యత ఇచ్చే పండుగ. ఈ పండుగను నవరాత్రి, శరన్నవరాత్రి అని అంటారు. శరదృతువు ఆరంభంలో వచ్చే పండుగ కనుక ఈ పేరు వచ్చింది. కొందరు ఈ పండుగకు మొదటి మూడు రోజులు పార్వతిదేవికి, తరువాతి మూడు రోజుల లక్ష్మి దేవికి, తరువాత మూడురోజులు సరస్వతి దేవికి పూజలు నిర్వహిస్తారు. ముఖ్యముగా శాక్తేయులు దీనిని ఆచరిస్తారు. విజయదశమి రోజున చరిత్ర ప్రకారం రాముడు రావణుని పై గెలిచిన సందర్భమే కాక పాండవులు వనవాసం వెళ్తూ జమ్మి చెట్టుపై తమ ఆయుధాలను తిరిగి తీసిన రోజు. ఈ సందర్భమున రావణ వధ, జమ్మి ఆకుల పూజా చేయటం రివాజు. జగన్మాత అయిన దుర్గాదేవి, మహిషాసురుడనే రాక్షసునితో 9 రాత్రులు యుద్ధము చేసి అతనిని వధించి జయాన్ని పొందిన సందర్భమున 10వ రోజు ప్రజలంతా సంతోషంతో పండగ జరుపుకున్నారు. అదే విజయదశమి.

హిందువులు జరుపుకునే పండగలలో దసరా పండగకు విశిష్ట స్థానం ఉంది. ఆశ్వయుజ మాసం శుక్లపక్షంలో మొదటి తొమ్మిది రోజులను దసరా నవరాత్రులు, దేవీ నవరాత్రులు లేక శరన్నవరాత్రులు అని అంటారు. ఈ దసరా ఉత్సవాన్ని నవరాత్రులుగా తొమ్మిది రోజులు పాటు జరుపుకుని.. 10వ రోజున దసరా లేదా విజయదశమిగా జరుపుకుంటారు. ఈ తొమ్మిది రోజులు శక్తిస్వరూపిణి అయిన దుర్గాదేవి అవతారాలను అంటే నవదుర్గలను అత్యంత భక్తీ శ్రద్దలతో పూజిస్తారు. ఈ దేవీ నవరాత్రులలో చివరి మూడు రోజులు, దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమిగా జరుపుకుంటూ విద్యార్థులు పుస్తకాలూ, పెన్నులను పూజిస్తే, శ్రామికులు తమ పనిముట్లను పూజిస్తారు. ఇక క్షత్రియులు ఆయుధ పూజ చేసి.. అమ్మవారి కృపకు పాత్రులవుతారు. దుర్గాదేవి మహిషాసురమర్దనిగా అవతరించి రాక్షసుని మీదకు దండెత్తి విజయం సాధించింది. అంతేకాదు రాముడు రావణ సంహారం చేసింది దసరనే.. కనుక పూర్వం రాజులు తమ దండయాత్రకు దసరా పండగానే శుభ ముహోర్తంగా ఎంచుకునే వారని తెలుస్తోంది. దేవీ పూజ ప్రాధాన్యత ఈశాన్య భారతదేశంలో హెచ్చుగా ఉంటుంది. దైత్యవంశానికి ఆశాదీపంలా జన్మించిన 'మహిషాసురుడు' తన ఆంతరంగిక మిత్రులతో, సచివులతో సమాలోచన చేసి, మరణంలేని జీవనం కోసం మేరుపర్వతశిఖరం చేరి బ్రహ్మదేవుని గూర్చి ఘోరతపస్సు ప్రారంభించాడు. కాలం కదలికలో అనేక వేల సంవత్సరాలు కదిలి వెళ్లిపోయాయి. మహిషాసురుని అచంచల తపస్సుకు సంతసించిన బ్రహ్మదేవుడు ప్రత్యక్షమై, 'మహిషాసురా.., ఇంక తపస్సు చాలించి ఏ వరం కావాలో కోరుకో' అన్నాడు.'పితామహా.,నేను అమరుణ్ణి కావాలి. నాకు మరణం లేని జీవితాన్ని ప్రసాదించు' అని కోరాడు మహిషాసురుడు. అప్పుడు బ్రహ్మదేవుడు 'మహిషాసురా..పుట్టిన ప్రాణి గిట్టక తప్పదు.., గిట్టిన ప్రాణి మరల పుట్టక తప్పదు. జననమరణాలు సకలప్రాణికోటికి సహజ ధర్మాలు. మహాసముద్రాలకూ, మహాపర్వతాలకూ కూడా ఏదో ఒక సమయంలో వినాశం తప్పదు. ప్రకృతివిరుద్ధమైన నీ కోరిక తీర్చుట అసంభవం. కనుక,నీ మరణానికి మృత్యువుకు ఒక మార్గం విడిచిపెట్టి, మరే వరమైనా కోరుకో' అన్నాడు. అప్పుడు మహిషాసురుడు 'విధాతా..అల్పమైన కోరికలకు ఈ మహిషాసురుడు ఆశపడడు. సరే.. ఆడది నా దృష్టిలో అబల..ఆమెవల్ల నాకే ప్రమాదమూ రాదు. కనుక.,పురుషుడి చేతిలో నాకు మరణం రాకుండా వరం అనుగ్రహించు' అని కోరాడు. బ్రహ్మదేవుడు ఆ వరాన్ని మహిషాసురునికి అనుగ్రహించి అంతర్ధాన మయ్యాడు. బ్రహ్మదేవుని వరాల వలన వరగర్వితు డైన మహిషాసురుడు దేవతలతో ఘోరమైన యుద్ధము చేసి వారిని ఓడించి ఇంద్రపదవి చేపట్టాడు.

దేవేంద్రుడు త్రిమూర్తులతో మొర పెట్టుకొనగా మహిషునిపై వారిలో రగిలిన క్రోధాగ్ని ప్రకాశవంతమైన తేజముగా మారింది. త్రిమూర్తుల తేజము కేంద్రీకృతమై ఒక స్త్రీరూపమై జన్మించింది. శివుని తేజము ముఖముగా, విష్ణు తేజము బాహువులుగా, బ్రహ్మ తేజము పాదములుగా కలిగి మంగళమూర్తిగా అవతరించిన ఆమె 18 బాహువులను కలిగి ఉంది. ఆమెకు శివుడు శూలమును, విష్ణువు చక్రమును, ఇంద్రుడు వజ్రాయుధమును, వరుణ దేవుడు పాశము, బ్రహ్మదేవుడు అక్షమాల, కమండలము హిమవంతుడు సింహమును వాహనంగాను ఇచ్చారు. ఇలా సర్వదేవతల ఆయుధములు సమకూర్చుకొని మహిషాసురుని సైన్యంతో తలపడి భీకరమైన పోరు సల్పింది. మహిషా సురుని తరపున పోరు సల్పుతున్న ఉదగ్రుడు, మహాహనుడు, అసిలోముడు, బాష్కలుడు, బిడాలుడు మొదలైన వారిని సంహరించిన తరువాత మహిషాసురునితో అమ్మ తలపడినది. ఈ యుద్ధములో ఆదేవి వాహనమైన సింహమూ శత్రువులను చీల్చి చెండాడింది. దేవితో తలపడిన అసురుడు మహిషి రూపము, సింహరూపము, మానవరూపముతో భీకరముగా పోరి చివరకు తిరిగి మహిషిరూపములో దేవిచేతిలో హతుడైనాడు. ఈ విధంగా అప్పటి నుండి మహిషుని సంహరించిన దినము కాబట్టి మహిషాసుర మర్ధనిని కొలిచే దసరా పర్వదినంగా ప్రజలచే కొనియాడబడింది. ఉత్తరభారతంలో దసరాను రావణ దహనంగా నిర్వహిస్తారు. దక్షిణాన శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపుగా నిర్వహిస్తారు. ఇలా ఒక్కోచోట ఒక్కో విధంగా అమ్మవారిని పూజించడం ఆనవాయితీగా వస్తోంది.

ఆయుధ పూజకు ప్రాధాన్యం

వాహన పూజలకూ ప్రత్యేకత

హైదరాబాద్,అక్టోబర్11(నిజం చెబుతాం)

దసరా రోజున లోహ పరికరాలను, ఆయుధాలను పూజించే సాంప్రదాయం ఉంది. ఆధునిక కాలంలో వాహనాలను కూడా పూజిస్తున్నారు. వాహనాలను శుభ్రం చేసి దసరా రోజు పూలదండ వేసి పూజలు చేస్తున్నారు. పోలీస్ స్టేషన్లు, బరాక్స్‌లలో కూడా ఆయుధాలను పూజించడం ఆనవాయితీగా మారింది. దీనికి కూడా దుర్గాదేవి లోహుడు అనే రాక్షసుని వధిస్తే లోహం పుట్టిందని .. అందుకనే దసరా రోజున లోహపరికరాలని పూజించే ఆనవాయతీ వచ్చిందని చెబుతారు. దుర్గ అంటే దుర్గములను తొలగించేది అని అర్థం. దుర్గేయురాలు కనుక దుర్గ అయింది. పురాణాల ప్రకారం దుర్గ అంటే అర్థం ఏమిటంటే దుర్ అంటే దుఃఖం, దుర్భిక్షం, దుర్వ్యసనం, దారిద్య్రం మొదలైనవి. 'గ' అంటే నశింపచేసేది. కనుక దుర్గను ఆరాధించడం వలన దుష్టశక్తులు, భూత, ప్రేత, పిశాచ, రాక్షసుల బాధలు దరిచేరవు అని నమ్మకం. అందుకనే నవ రాత్రులు తొమ్మిది రోజుల్లో మొదటి మూడు రోజులు దుర్గారూపాన్ని ఆరాధించి అరిషడ్వర్గాలను.. తర్వాత మూడు రోజులు లక్ష్మి రూపాయలను ఆరాధించి సిరిసంపదలను, చివరి మూడు రోజులు సరస్వతి దేవి రూపాలను ఆరాధించి జ్ఞానాన్ని పొందుతారని పెద్దల నమ్మకం. ఈ తొమ్మిది రోజులు దుర్గసహస్రనామ పారాయణము అత్యంత ఫలవంతం. అంతేకాదు'దుం' అనే బీజాక్షరముతో కలిపి దుర్గాదేవిని పూజిస్తారు. ఈ దుర్గాష్టమి సోమవారం రోజున వస్తే అత్యంత శ్రేష్టమైన రోజుగా భావిస్తారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

పాకాల ఏటి పై వెంటనే హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలి

- పలు రకాలుగా కృషి చేస్తున్న కోరం కనకయ్య.

గార్ల, అక్టోబర్ 11, నిజం న్యూస్:- గార్ల మండల పరిధిలోని రాంపురం పాకాల ఏటి పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కు ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ నుండి నిధులు మంజూరు చేసి హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని, సీఎం ముఖ్య కార్యదర్శి , ఐపీఎస్ వి.శేషాద్రి నీ మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డిని హైదరాబాదులోని కార్యాలయంలలో పలు రకాలు గా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, గార్ల పిఎసిఎస్ చైర్మన్,కాంగ్రెస్ నాయకులు వడ్లమూడి దుర్గాప్రసాద్ లు కలిసి కృషి చేస్తున్నట్లు, మరియు వినతి పత్రాలను సమర్పించినట్లు సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు సానుకూలంగా స్పందిస్తున్నట్లు తెలిపారు. త్వరలో పాకాల ఏటి పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం జరుగుతుందని ఎన్నో ఏళ్లుగా అనేక విధాలుగా ఇబ్బందులు పడుతున్న ప్రజల కు రహదారి సౌకర్యం కలుగుతుందని ఆకాంక్షించుతున్నట్లు, వడ్లమూడి దుర్గాప్రసాద్ తెలిపారు.

గంగరబోయిన రఘుకి ఘన సన్మానం

కురవి,నిజంచెపుతాం, అక్టోబర్,11:కురవి మండల కేంద్రానికి చెందిన యువకుడు రఘు ఇటీవల నర్షింలపేట మండలం బొజ్జన్నపేట గ్రామంలో చిన్నారుల తల్లి మరణించింది అని తన ఇన్స్టాగ్రమ్ ఖాతాలో పోస్ట్ చేసింది విధితమే మరియు ఎంతో మంది వికలాంగులకు వీల్చైర్లు మరియు ఖమ్మం వరద బాధితులకు అండగా నిలిచి వారికి చేయూతను అందించడం ఇంకా తన వంతుగా ప్రతి నిత్యం ప్రజలలో మమేకమై ఆపదలో ఉన్నవారికి తన వంతుగా సహాయ కార్యక్రమాలు చేస్తున్న రఘుకి బొజ్జయన్నపేట గ్రామ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో రఘుకి ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు.రఘు మాట్లాడుతూ... నాకు దాతల అండదండలు ఉన్నంత వరకు సేవ కార్యక్రమాలు చేస్తుంటాను నన్ను నమ్మి ముందుకు నడిపిస్తున్న దాతలకు,గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

పండగ పూట కొత్త బట్టలు పంచి పేదలకు తోబుట్టువుగా నిలిచిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

వేములవాడ,అక్టోబర్ 11,(నిజం చెపుతాం)దసరా పండగ సందర్భంగా మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు నందగిరి కృష్ణవేణి భాను శర్మ అందించిన దోవతులు శుక్రవారం రోజున పేదలకు వృద్ధులకు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అలాగే మొన్న జరిగిన సద్దుల బతుకమ్మ పండగను పురస్కరించుకుని పేదమహిళలకు కూడా చీరలపంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ట్రస్ట్ నిర్వాహకులు తెలియజేశారు.ఈ.కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్ డాక్టర్ బెజ్జంకి రవీందర్ పొలాస రాజేందర్ చల్లా సత్తయ్య నక్క వేణు ఎండి మన్నాన్ తదితరులు పాల్గొన్నారు.

వేములవాడలో పలు దుర్గాదేవి మండప ఉత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది

వేములవాడ,అక్టోబర్ 11,(నిజం చెపుతాం)దుర్గా దేవి నవరాత్రుల సందర్భంగా వేములవాడ పట్టణంలో భగవంతు రావు నగర్ లో అమ్మ భవాని ఉత్సవ కమిటీ, బిజిఆర్ యూత్,సుభాష్ నగర్ లోని శ్రీ దేవి మహంకాళి యూత్,టైగర్ యూత్,శివసేన నగర్ లో శివ సేన యూత్,రామ మందిర్ వీధిలో రామ మందిర్ బాయ్స్ యూత్,శాస్త్రి నగర్ లో,వాసవి నగర్ లో లవ్లీ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్,వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గా దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సంధర్బంగా ఉత్సవ కమిటీ సభ్యులు,అర్చకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.అమ్మవారి దివ్య ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురవలని వేడుకున్నారు.

ప్రధానోపాధ్యాయురాలు పి.సుహాసిని మరణం విద్యారంగానికి తీరని లోటు

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు)
వేమ...డ
జిల్లా

వేములవాడ,అక్టోబర్ 11,(నిజం చెపుతాం) వేములవాడ తిప్పాపురం లోని ప్రభుత్వ ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తున్న పి.సుహాసిని అనారోగ్య కారణాలవల్ల హైదరాబాదు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రోజున మృతి చెందారు. వారి అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతులకు గురిచేసిందని వేములవాడ జెడ్ పి హెచ్ ఎస్ (బాలికల) పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. బన్నాజి, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు చిప్ప యాదగిరి తెలిపారు.విద్య పట్ల అభిరుచి మరియు డిసిప్లిన్ యందు చాలా కృషి చేశారు. ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు జయంత్, బి. కృష్ణ ,హరికృష్ణ ,బాలరాజు, సత్యనారాయణ రవీందర్ రావు, సరళ, స్వాతి, మాధవి, రాధిక,అరుంధతి, సవిత, సుష్మ తమ సంతాపాన్ని వెల్లిబుచ్చారు.

ప్రజా పాలనలో 6 గ్యారంటీలో భాగంగా పజలకు ప్రొసీడింగ్ లు పంపిణీ

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.
- రూ.500 /- కు గ్యాస్ సిలిండర్ హామీ అమలు చేస్తున్నాం.
- 2686 మంది లబ్ధిదారులకు ప్రొసిడింగ్ లు పంపియండి.

కల్వకుర్తి ప్రతినిధి సిద్ధిక్ అక్టోబర్ 11 (నిజం చెపుతాం):- కల్వకుర్తి పట్టణంలోని అబూబకర్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన 6 గ్యారంటీల హామీ లో భాగంగా 500/- కే గ్యాస్ సిలిండర్ హామీ ప్రొసీడింగ్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వర్తిస్తున్న 6 గ్యారెంటీలను అమలు చేస్తున్నామని తెలిపారు. కొంత సమయము పడుతుంది కానీ ఇచ్చిన అన్ని హామీలను ప్రజలకు అందిస్తామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన ప్రాంతవాసి రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల కంటే మన నియోజకవర్గంలో సంక్షేమ పథకాలు అధికంగా అందిస్తాం అని ప్రజలకు వివరించారు.ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ ప్రక్రియను త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. అనంతరం ప్రజల సమస్యలను విని త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అధికారులు ప్రొసీడింగ్లు అందిస్తుండగా పరిశీలిస్తూ ప్రతి ఒక్కరికి అందిలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సత్యం , మున్సిపల్ కమిషనర్ మహమూద్ షైక్, కౌన్సిలర్లు షానవాజ్ ఖాన్,బాలు నాయక్, రవీందర్,రేష్మ బేగం,యాహియా ఖాన్,పడకంటి వెంకటేష్,పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమీకృత మార్కెట్ సముదాయ దుకాణాల ఎంపిక పారదర్శకంగా ఉండాలి

- ఎమ్మెల్యే మేఘా రెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 11 (నిజం చెపుతాం)వనపర్తి పాత మార్కెట్ యార్డులో నిర్మించిన సమీకృత మార్కెట్ సముదాయ దుకాణాల ఎంపిక పారదర్శకంగా ఉండాలని ఇందులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అధికారులకు సూచించారు.డిప్పు పద్ధతి ద్వారా చేపట్టిన లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమానికి ఎమ్మెల్యే, స్థానిక సంస్థల కలెక్టర్ సంచిత్ గంగ్వార్ శుక్రవారం హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ,పిహెచ్సి, క్యాటగిరి ప్రకారం ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరాలని ఇందులో ఎలాంటి పొరపాటు జరగకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు.ఎంపికైన లబ్ధిదారుల వివరాలను కేటగిరి వైజ్ గా ప్రజలందరికీ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మార్కెట్ యార్డ్ జిల్లా అధికారి స్వరంజిత్ సింగ్, టెలికం బోర్డు మెంబర్ శంకర్ ప్రసాద్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాలికలు స్వయం సాధికారత సాధించడానికి కృషి చేయాలి

- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 11 (నిజం చెబుతాం)శుక్రవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలోని బాలసదన్ లో నిర్వహించిన అంతర్జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలకు సమాజంలో సాధికారత సాధించడానికి ప్రభుత్వం ద్వారా అన్ని అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. చదువులో అయిన ఉద్యోగ విషయంలో అయిన బాయికలకు పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని, ప్రభుత్వం ద్వారా బస్సులో సైతం ఉచిత ప్రయాణం కల్పించడం జరిగిందన్నారు.బాలికలు ఉన్నత లక్ష్యాలతో చదువుకొని అనుకున్న లక్ష్యాలను సాధించాలని సూచించారు.అందుకు ధృఢ సంకల్పం ఎంతో అవసరం అన్నారు.సాధికారత సాధించేందుకు చదువు ఒక్కటే మార్గమని బాలికలు వారికి కల్పిస్తున్న సహకారాన్ని అందిపుచ్చుకోవాలనీ సూచించారు.జిల్లా సంక్షేమ అధికారిని లక్ష్మమ్మ, జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీతారం,సి.డబ్ల్యూ సి మేంబర్స్ వనజ, విష్ణు, విజయ్.డి సి పి ఓ.రాంబాబు,డిఎంసి భాస్కర్ ,జెండర్ స్పెషలిస్ట్ శ్రీవాణి, సలోమి, ఫైనాన్స్ స్పెషలిస్ట్ సుమ, ప్రమీల, రాజు,పురుషోత్తం,చిల్డ్రన్ హోమ్ సూపర్వైజర్ శ్రీలక్ష్మి,కౌన్సిలర్ సంతోషి,సైదమ్మ,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మలేరియా,డెంగీ, టైఫాయిడ్ జ్వరాలు దరి చేరకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు.

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 11 (నిజం చెపుతాం)శుక్రవారం కలెక్టర్ కొత్తకోట మండలంలోని కానాయపల్లి గ్రామంలో పర్యటించి డ్రై డే నిర్వహణను పరిశీలించారు. గ్రామంలో ఇటీవల డెంగ్యూ బారిన పడిన వారి ఇంటిని సందర్శించి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడిందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విష జ్వరాల బారిన పడకుండా ఉండేందుకు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. డ్రమ్ములు లేదా కూలర్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. అదేవిధంగా గ్రామంలోని వీధుల్లో పర్యటించి పరిసరాల పరిశుభ్రత గురించి ఆశా వర్కర్లు అవగాహన కల్పిస్తున్న విధానాన్ని పరిశీలించారు. గ్రామంలో ఫీవర్ సర్వే వివరాలను పరిశీలించారు. గ్రామంలో దోమల బెడద తగ్గించేందుకు ఫాగింగ్ చేయాలని పంచాయతి కార్యదర్శికి సూచించారు. అంతకుముందు కొత్తకోటకు మంజూరు అయిన 50 పడకల ఆస్పత్రి కోసం తహసీల్దార్ తో కలిసి గుంపుగట్టు సమీపంలో స్థల పరిశీలన చేశారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సందర్శన.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందుల కొరత లేకుండా చూసుకోవాలని, అవసరమైన మందుల్ని సీడీఎస్ నుంచి తెప్పించాలని వైద్యాధికారులకు సూచించారు. కొత్తకోట, మదనాపురం మండల కేంద్రాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. ఆస్పత్రుల్లోని ఈడిడి, ఒపి రిజిస్టర్లను పరిశీలించిన అనంతరం ఐపీ, డెలివరీ వార్డులను కలెక్టర్ పరిశీలించారు. ఐపీ వార్డులో చికిత్స పొందుతున్న గర్భిణులకు హిమోగ్లోబిన్ మెరుగుదల కోసం మంచి ఆహారాన్ని తీసుకోవాలని జాగ్రత్తలు చెప్పారు. రోగులకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా ఆస్పత్రుల్లో అన్ని సౌకర్యాలు ఉన్నాయా అని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణుల డెలివరీల వివరాలను అడిగిన కలెక్టర్ మెరుగైన పనితీరు కనబరిచిన సిబ్బందిని అభినందించారు. ల్యాబ్ లో రోగులకు చేస్తున్న పరీక్షల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మదనాపురం మండలంలోని వనపర్తి రోడ్ రైల్వే స్టేషన్ లో నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను సందర్శించి ఎలా నడుస్తోంది.ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.కొత్తకోట తహసీల్దార్ వెంకటేశ్వర్లు, మదనాపురం తహసీల్దార్ అబ్రహం, ఎంపీడీవో ప్రసన్న కుమారి, వైద్య శాఖ ఏవో సాయినాథ్ రెడ్డి, పీవో పరిమళ, వైద్యాధికారిణి అసియా బేగం,తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

దుర్గమాత వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 11 (నిజం చెపుతాం) గోపాలపేట మండలం బుద్దారం గ్రామంలో గురువారం నాడు రాత్రి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం నిరంజన్ రెడ్డికి ఉత్సవ కమిటీ సభ్యులు సంప్రదాయంగా వస్త్రాలు ఇచ్చి కమిటీ సభ్యులు,గ్రామస్తులు కలసి శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరారు. గ్రామ ప్రజలందరికీ ముందుగా దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఎనిమిదవ రోజు భక్తులకు అమ్మవారు దుర్గాదేవి అలంకరణలో దర్శనమిచ్చారు.కమిటీ సభ్యులు కలసి మధ్యాహ్నం హోమం నిర్వహించి, రాత్రి అన్నదానం చేశారు..కార్యక్రమంలో గ్రామస్థులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు భాగంగా సిద్దిదా అవతార అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

వేములవాడ,అక్టోబర్ 11,(నిజం చెపుతాం) వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు భాగంగా శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారు సిద్దిదా అవతార అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం స్థానాచార్యులు అప్పాల బీమా శంకర్ శర్మ ఆధ్వర్యంలో శ్రీ స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతార్చనలు, శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారికి చతుషష్టి పూజలు నిర్వహించారు. నాగిరెడ్డి మండపంలో గాయత్రి జపం, చండీ హోమం, గాయత్రి హవనాన్ని వేదమంత్రాలతో నిర్వహించారు. శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారి వద్ద మహార్నవమి సందర్భంగా శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి మహాభ్యంగనం, నాగిరెడ్డి మండపంలో పూర్ణాహుతి కార్యక్రమాలు జరిగాయి. రాత్రి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిగిన అనంతరం ధర్మగుండంలో తెప్పోత్సవం జరుగుతుంది.

అంబులెన్స్‌లో ప్రసవం తల్లి బిడ్డ క్షేమం

పెద్దమందడి మండల రిపోర్టర్ అక్టోబర్11(నిజం చెబుతాం)వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామానికి చెందిన ఎలీషా అనే గర్భవతికి శుక్రవారం తెల్లవారుజామున 3 గంటలకు పురిటి నొప్పులు రావడంతో 108 అంబులెన్స్ కు ఫోన్ చేశారు.108 సిబ్బంది తక్షణమే సంఘటన స్థలాన్ని చేరుకొని గర్భవతిగా ఉన్న ఎలిసాను అంబులెన్స్ లో తీసుకొని వనపర్తి ప్రభుత్వ హాస్పిటల్ కి తీసుకు వెళ్తుండగా మార్గమధ్యంలో ఎలీషాకి పురిటి నొప్పులు అధికం కావడంతో ఈఎంటి రాము, పైలెట్ చంద్రశేఖర్ కలిసి ఆమెకి అంబులెన్స్ లో పురుడు పోశారు ఆమె పండంటి ఆడపిల్ల కు జన్మనిచ్చింది దీంతో తల్లి బిడ్డలు ఇద్దరు క్షేమం గా ఉన్నారు. వారిని వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి క్షేమంగా తరలించగా 108 సిబ్బందిని డాక్టర్స్ ఈఎంటిని ఎలీషా కుటుంబ సభ్యులు, వెల్టూర్ గ్రామస్తులు అభినందించారు.

మహిషాసుర మర్దిని అలంకారంలో అమ్మవారు...

వెల్దండ (నిజం చెపుతాం): అక్టోబర్ 11 : వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలోని శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో యువశక్తి యువజన సంగం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవ రాత్రుతోత్సవాలలో భాగంగా శుక్రవారం 9వ రోజు మహిషాసుర మర్దిని అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. పూజా కార్యక్రమాల్లో వరికుప్పల యాదయ్య దంపతులు, గంగాపురం బాలకృష్ణ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు అమ్మవారికి లక్ష్మి అష్టోత్తర శతనామావళి, లలితా సహస్రనామ స్తోత్ర పఠనం గావించి కుంకుమార్చనలు చేశారు.

యువత ఉద్యోగ కల్పనతో పాటు స్వయం ఉపాధి పైన దృష్టి సారించాలి

- ఎమ్మెల్యే మేఘూరెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 11 (నిజం చెపుతాం)యువత ఉద్యోగ కల్పనతో పాటు స్వయం ఉపాధిపై కూడా దృష్టి సారించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం వనపర్తి పట్టణంలో పట్టణ వాసి అయిన ప్రియాంక నూతనంగా ఏర్పాటు చేసుకున్న హాసిని లేడీస్ ఎంపోరియం ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా స్వయం ఉపాధి పై దృష్టి సారించిన ప్రియాంకను ఎమ్మెల్యే,అభినందించారు.కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

రోడ్డు ప్రమాదం లో ఉప్పరపల్లి వాసి మృతి

చెన్నారావుపేట్ రిపోర్టర్ అక్టోబర్ 11(నిజం చెపుతాము) చెన్నారావుపేట మండలం, ఉప్పరపల్లి గ్రామానికి చెందిన గుల్లపెల్లి అఖిల్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు సమాచారం. స్థానికుల సమాచారం మేరకు గొర్రెకుంట లేబర్ కాలనీ వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించారని, మృతుడు ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తుండగా డీసీఎం ఢీ కొట్టినట్లు సమాచారం

త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీ శ్రీ భగవాన్ స్వామి యొక్క గొప్పదనం చూసి ఆకర్షితులు అనిల్ కుమార్

- ప్రబోధ సేవా సమితి వరంగల్ శాఖ

నర్సంపేట టౌన్ రిపోర్టర్ అక్టోబర్ 11(నిజం న్యూస్)త్రైత సిద్ధాంత ఆదికర్త,ఇందూ జ్ఞాన ధర్మ ప్రదాత సంచలనాత్మక రచయిత ఆధ్యాత్మిక సామ్రాజ్య చక్రవర్తి. శ్రీశ్రీశ్రీ భగవాన్ స్వామి ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారి దివ్య ఆశీస్సులతో వరంగల్ శాఖ కుప్పం కమిటీ పలమనేరు బంగారుపాలెం వారు నెక్కొండ రైల్వే స్టేషన్ నందు దుర్గ భవాని మాల దరించిన రిపోర్టర్ అనిల్ నాయక్ ప్రచార రథమును చూసి భగవద్గీతను గూర్చి అడిగి తెలుసుకుని వారు ఎంతో ఆసక్తికరంగా యజ్ఞములు నిజమా, అబద్ధమా హిందూ మతంలో కుల వివక్ష మరియు ఇందూ సాంప్రదాయముల గ్రంథముల గురించి తెలుసుకొని తీసుకోవడం జరిగినది.అలాగే మూడు శాఖల ఆత్మ బంధువులు అందరు కలిసి వరంగల్ శాఖ సత్సంగ హాల్ నందు పూజ కార్యక్రమం జరుపుకోవడం జరిగినది. ఈ కార్యక్రమం లో ఓం ప్రకాశ్ కిరణ్ రవాణా చారి త్రైతా శ్రీ తో పాటు మూడు శాఖల సభ్యులు పాల్గొనడం జరిగినది

ఈ ఏడు విజయదశమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి రామగుండం ఎమ్మెల్యే

రామగుండం అక్టోబర్ 11 (నిజం చెపుతాం) ఈ ఏడు విజయ దశమి సంధర్భంగా ఉత్సవాలు బ్రహ్మండంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని,రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్ . రాజ్ ఠాకూర్ ఆదేశించారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో గురువారం నిర్వహించిన దసరా ఉత్సవాల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నగరంలో జరిగే ఉత్సవాల నిర్వహణలో స్థానికంగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలు,వివిధ విభాగాల అధికారులు, భాగస్వాములు కావాలని అన్నారు.సింగరేణి సౌజన్యంతో జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం లో అక్టోబర్ 12 వ తేదీ, సాయంత్రం 4.00 గంటలకు నిర్వహించే ఉత్సవాలలో ప్రజలను ఆహ్లాద పరిచేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు.బతుకమ్మ, దసరా ఉత్సవాలకు సంబందించి ఎన్ టి పి సి సంస్థ రూ 25.00 లక్షలు కేటాయించడం హర్షణీయమని అన్నారు. ఆర్ ఎఫ్ సి ఎల్ సంస్థ కూడా ఉత్సవాల నిర్వహణలో పాలు పంచుకునేందుకు ముందుకు రావాలని అన్నారు.ఉత్సవాల నిర్వహణలో ఆయా సంస్థలు చేయవలసిన ఏర్పాట్లు ఇక ముందు కూడా ఆనవాయితీ గా కొనసాగాలని అన్నారు. రావణ వధ తో పాటు, ప్రజలకు పూర్తి స్థాయి వినోదం అందించే సాంస్కృతిక ప్రదర్శన లు నిర్వహించాలని అన్నారు. లేజర్ షో,ఫుడ్ స్టాల్స్,ఆట యంత్రాలు కూడా ఏర్పాటు చేయాలని అన్నారు.అవసరమైన పక్షంలో తక్షణ వైద్య సహాయం అందించేందుకు వైద్యులు,ఔషధాలు, అంబులెన్స్ స్టేడియం లో అందుబాటులో ఉండాలని అన్నారు.అగ్ని మాపక యంత్రాలు కూడా స్టేడియం లో సిద్దంగా అ%శీ%దాలని అన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రదర్శన తిలకించడానికి విచ్చేసే ప్రజల సౌకర్యార్థం త్రాగు నీరు ఏర్పాటు చేయాలని అన్నారు.దసరా ఉత్సవాలను ఎక్కువ సంఖ్యలో ప్రజలు వీక్షించేందుకు అందరికీ తెలిసేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని అన్నారు.దసరా రోజున కుటుంబ సభ్యులతో సహా స్టేడియం కు విచ్చేసి ఉత్సాహంగా గడపాలనిఆయన కోరారు.ఈ సమావేశంలో రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్,కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్,ఎ సి పి రమేష్,నర్సయ్య, సింగరేణి ఆర్ జి వన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్,ఎన్ టి పి సి అధికారి సూర్య నారాయణ,ట్రాన్స్ కో ఎ డి ఇ శ్రీనివాస్,ఆర్ ఎఫ్ సి ఎల్ అధికారి వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల ఫోరమ్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులుగా మల్లాడి వీరారెడ్డి

చెన్నారావుపేట్ రిపోర్టర్ అక్టోబర్ 11(నిజం చెపుతాము) తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులుగా అమీనాబాద్ గ్రామానికి చెందిన మల్లాడి వీరారెడ్డి ఏకగ్రీవంగా నియమితులైనారు. ఈ మేరకు ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ శుక్రవారం నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మల్లాడి వీరారెడ్డి మాట్లాడుతూ ఉద్యమకారుల ఆత్మగౌరవం, సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానన్నారు. మొదట ఉద్యమకారుల ఫోరమ్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులుగా చేశాను. ఫోరమ్ నా సేవలను గుర్తించి మళ్లీ రెండవసారి ఏకగ్రీవంగా ఉద్యమకారుల ఫోరమ్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎంపిక చేసినందుకు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ కు తమ తోటి ఉద్యమకారులకు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలువురు ఉద్యమకారులు మల్లాడి వీరారెడ్డిని అభినందించారు.

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్ బాబు

- ప్రపంచ మేటీ విద్యార్థులను తయారు చేసేలా యంగ్ ఇండియా విద్యా సంస్థల ఏర్పాటు
- రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి, దుద్దిల్ల శ్రీధర్ బాబు
- 4 నుంచి 12వ తరగతి వరకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యా బోధన
- క్రీడలను ప్రోత్సహించేలా విద్యార్థులకు అవసరమైన సదుపాయాల కల్పన
- డిజిటల్ స్మార్ట్ బోర్డు, కంప్యూటర్ ల్యాబ్ వంటి అత్యాధునిక సౌకర్యాల కల్పన వచ్చే ఏడాది దసరా నాటికి నిర్మాణాలు పూర్తి
- మంథని మండలం అడవి సోమనపల్లి గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల నిర్మాణానికి శంకుస్థాపన

మహాదేవపూర్ - మంథని (భూపాలపల్లి - పెద్దపల్లి) అక్టోబర్ 11 (నిజం చెపుతాం న్యూస్)ప్రపంచ మేటీ విద్యార్థులను తయారు చేసేలా యంగ్ ఇండియా విద్యా సంస్థల ఏర్పాటు చేయడం జరుగుతుందని రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.శుక్రవారం మంత్రి శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి మంథని మండలంలో అడవి సోమనపల్లి గ్రామంలో 25 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి డి.శ్రీధర్ బాబు మాట్లాడుతూ,మార్పు తిసుకువస్తామని ప్రజలకు ఇచ్చిన హామీలను క్రమక్రమంగా అమలు చేస్తున్నామని శ్రీధర్ బాబు అన్నారు.విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా, బడుగు బలహీన వర్గాల పిల్లలకు మంచి నాణ్యమైన విద్య అందించేందుకు, సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, క్యాబినెట్ సహచరులు ఎన్నికల సమయంలో చెప్పిన మాట ప్రకారం విద్యకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని మంత్రి అన్నారు.గ్యారెంటీ పథకాలలో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల సబ్సిడీ సిలిండర్, మరియు ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమం వచ్చే నెల నుంచి ప్రారంభిస్తామని ఆయన అన్నారు. యంగ్ ఇండియా సమీకృత విద్యా సంస్థల క్రింద ప్రభుత్వం మొదటి విడతలో 28 పాఠశాలలను మంజూరు చేసిందని, మానేరు నది ఒడ్డున ఉన్న అడవి సోమనపల్లి గ్రామంలో యంగ్ ఇండియా సమీకృత విద్యా సంస్థ రావడం చాలా సంతోషంగా ఉందని మంత్రి శ్రీధర్ బాబు ఆనందం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించిన డిఎస్సీ నియామకం అంశాన్ని రికార్డు సమయంలో ప్రజా ప్రభుత్వం పూర్తి చేసి, ఇటీవల ముఖ్యమంత్రి చేతుల మీదుగా 11 వేలకు పైగా నూతన టీచర్లను నియమించడం జరిగిందని, ఇదే గ్రామానికి చెందిన శ్రవణ్ కుమార్ అనే యువకుడికి ఎస్.జి.టి ఉద్యోగం లభించిందని మంత్రి గుర్తు చేశారు.గడిచిన 10 ఏళ్ళలో పెండింగ్ ఉన్న టీచర్ల పదోన్నతులు, బదిలీల ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేశామని, విద్యాశాఖ మెరుగుపరిచేందుకు కమిషన్ ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో , అన్ని వసతులతో కుల, మత భేదాలు లేకుండా మన విద్యార్థులకు విద్యాబోధన అందించేందుకు ప్రభుత్వం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థను మంజూరు చేస్తుందని, 25 ఎకరాల విస్తీర్ణంలో ఎస్సి, ఎస్టీ ,బీసి, మైనారిటీ వంటి అన్ని రంగాల విద్యార్థులు ఒకే ప్రాంగణంలో చదివేలా ఈ విద్యా సంస్థ ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థలో 4వ తరగతి నుంచి 12వ తరగతి వరకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యా బోధన అందుతుందని, విద్యార్థుల సౌకర్యం కొరకు తరగతి గదులలో డిజిటల్ స్మార్ట్ బోర్డ్, కంప్యూటర్ ల్యాబ్ , 5 వేలకు పైగా పుస్తకాలతో కూడుకున్న గ్రంథాలయం మొదలగు అత్యాధునిక సౌకర్యాలతో 25 ఎకరాల విస్తీర్ణంలో విద్యాసంస్థ నిర్మాణం ఉంటుందని మంత్రి అన్నారు. క్రీడలను ప్రోత్సహించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల్లో క్రికెట్ , ఫుట్ బాల్ ,బాస్కెట్ బాల్, టెన్నిస్ మొదలగు క్రీడలు ఆడేందుకు అవసరమైన గ్రౌండ్, ఇతర సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, వచ్చే సంవత్సరం దసరా నాటికి ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థల నిర్మాణం పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని వస్తామని, అన్ని వర్గాల విద్యార్థులు ఒకేచోటఅంతర్జాతీయ స్థాయి విద్య అందుకునే అవకాశం కల్పిస్తామని ఆయన అన్నారు. ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థలలో ,2500 పైగా విద్యార్థుల చదువుకుంటారని, వీరికి 120 మంది టీచర్లను కేటాయించడం జరుగుతుందని అన్నారు. గ్రీన్ ఎనర్జీ ద్వారా సొంతంగా విద్యుత్తు ఉత్పత్తి చేసుకునేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. 250 నుంచి 300 కోట్లు ఖర్చు చేసి ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల నిర్మాణం చేస్తున్నామని అన్నారు. త్వరలో రామగుండం, పెద్దపల్లి నియోజకవర్గాల్లో కూడా ఇటువంటి ఇంటిగ్రేటెడ్ స్కూల్ లోను మంజూరు చేసి పనులు ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు.అనంతరం మంత్రి గౌడ కులస్తులకు కాటమయ్య రక్షక కవచ కిట్లను పంపిణీ చేశారు. ప్రభుత్వం ప్రతి రక్షక కవచ కిట్ పై దాదాపు 9 వేల రూపాయలు ఖర్చు చేసి సబ్సిడీపై పూర్తి ఉచితంగా గౌడ సోదరులకు అందిస్తుందని, చెట్టు పై కల్లు తీసేందుకు వెళ్లినప్పుడు ఈ కిట్ ఉపయోగించడం వల్ల ప్రమాదాలను నియంత్రించవచ్చని, ప్రతి గౌడ సోదరుడు ఈ కిట్ ను వినియోగించాలని అన్నారు. చెట్టు పైకి ఎక్కి కల్లు తీసే గౌడ సోదరులను గుర్తించి కాటమయ్య రక్షక కిట్లను ముందుగా పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాలకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయించి ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థలను నిర్మిస్తుందని అన్నారు. మన రాష్ట్ర భవిష్యత్తు పిల్లలని, అటువంటి పిల్లల కోసం సమీకృత విద్యాలయాలు నిర్మించడం సంతోషకరమని అన్నారు. బీ ఆర్ అంబేద్కర్ ప్రతి ఒక్కరికి విద్యా హక్కు కల్పించారని అన్నారు. హైదరాబాద్ లో కాక వెంకట స్వామి విద్యా సంస్థను ఏర్పాటు చేసి సంవత్సరానికి 5 వేల మందికి తక్కువ ఫీజు కే విద్య అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పిల్లలకు అవసరమైన వసతులతో కూడిన రెసిడెన్షియల్ విద్యా సంస్థ ఆశించిన స్థాయిలో లేవని గమనించి ప్రభుత్వం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయించిందని, ముందస్తుగా 28 నియోజకవర్గాలలో నేడు శంకుస్థాపన చేయడం జరుగుతుందని అన్నారు. మన జిల్లాలో మంథని అసెంబ్లీ నియోజకవర్గంలోని అడవి సోమనపల్లి గ్రామంలో ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థ మంజూరు కావడం జరిగిందని అన్నారు. 25 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థ నిర్మిస్తున్నామని, భవిష్యత్తు అవసరాల కోసం మరో 5 ఎకరాలు విస్తరించే అవకాశం సైతం ఇక్కడ ఉందని, గ్రామ ప్రజలకు ఇబ్బంది కాకుండా ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థ కోసం 900 మీటర్ల ప్రత్యేక 4 లైన్ రోడ్డు వేసేందుకు ప్రతిపాదనలు రూపొందించామని కలెక్టర్ అన్నారు.నాణ్యతతో కూడిన భవన నిర్మాణ వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకొని వస్తామని కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్ పర్సన్ రమ,ఆర్.%డ% బి ఈ.ఈ.భావ్ సింగ్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ అనిల్, ఎక్సైజ్ సూపరంటెండెంట్ మహిపాల్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పేద పిల్లలకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- ఇంటర్నేషనల్ స్థాయిలో విద్యను అందించడానికి చోరువా.

ఏటూరునాగారం(ములుగు) అక్టోబర్11 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:నిరుద్యోగులకు నైపుణ్యం పై శిక్షణ తరగతులు.ఇంచర్ల లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణమునకు శంకుస్థాపనచేసిన ...రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్కవిద్యా వ్యవస్థను మెరుగుపరచి, అసమానతలను రూపుమాపడమే ప్రభుత్వ లక్ష్యమని, దేశంలో ఎక్కడ లేని విధంగా ఇంటర్నేషనల్ స్థాయిలో విద్యార్థులకు విద్యా బోధన చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.శుక్రవారం ములుగు మండలం లోని ఇంచర్ల గ్రామంలో అంతర్జాతీయ ప్రమాణాలతో పేద విద్యార్థులకు ఉచితంగా విద్య అందించడానికి ప్రజా ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మకమైన నిర్ణయంలో భాగంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటి డి ఏ పి ఓ చిత్ర మిశ్రా లతొ కలసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన, భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను పటిష్టపరిచేందుకు సమీకృత గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో, అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాల నిర్మాణాలు చేపట్టనున్నట్లుతెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అత్యాధునికంగా నిర్మించే సమీకృత గురుకుల పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ , మైనార్టీ విద్యార్థులకు ఒకే ఆవరణలో భోధన చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి నేతృత్వంలో మొదటి దఫా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేయడానికి నిర్ణయించి ములుగు నియోజకవర్గానికి నూతన పాఠశాల ఏర్పాటుకు నిధులు మంజూరు చేసిందని అన్నారు. అన్ని కులాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు ఒకేచోట విద్యను అభ్యసించడంతో పాటు క్రీడల్లో ఉన్నత స్థాయి ఎదగడానికి క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ పాఠశాలల్లో ఎస్సీ ,ఎస్టీ, బీసీ మైనారిటీ పిల్లలందరూ కులమతాలకు అతీతంగా చదువుకోవచ్చని తెలిపారు. ఈ పాఠశాలల్లో చదువుతోపాటు ,అన్ని వసతులు ఉంటాయని, ప్లే గ్రౌండ్స్ ఏర్పాటు చేస్తున్నామని, క్రీడల వల్ల మానసికంగా విద్యార్థులు ఎదుగుతారని చెప్పారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల శంకుస్థాపనతో తెలంగాణకు ఒక రోజు ముందుగానే దసరా పండుగ వచ్చిందని అన్నారు.ములుగు జిల్లా లో 25 ఎకరాల్లో నిర్మాణాలు చేపట్టి ప్రతి తరగతిలో డిజిటల్ స్మార్ట్ బోర్డులు, కంప్యూటర్ సెంటర్ లు, లైబ్రరీలను ఏర్పాటు చేనున్నట్లు తెలిపారు. కుల, మత, వర్గ అంతరాలు లేని విద్యా సౌధంలో క్రీడలను ప్రోత్సహించేలా క్రికెట్, ఫుట్ బాల్ గ్రౌండ్స్ తో పాటు బాస్కెట్ బాల్, టెన్నిస్ కోర్టులను ఏర్పాటుచేసి విద్యార్థులను విద్యతోపాటు క్రీడల్లో రాణించేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు.గత పది సంవత్సరాల కాలంలో డీఎస్సీ పరీక్షలు నిర్వహించకుండా గత పాలకులు నిర్లక్ష్యం వహించారని పది నెలల కాలంలోనే చరిత్రలో ఎక్కడ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు తరగతిగతుల్లోనే ఉంటుందని, విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో రానున్న రోజులలో నైపుణ్యం శిక్షణ కేంద్రం ఏర్పాటుతో పాటు ములుగు జిల్లా కేంద్రంలో బస్టాండు నిర్మాణం, ఎటునాగారం మండల కేంద్రంలో బస్ డిపో ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన మెడికల్ కళాశాల, గిరిజన యూనివర్సిటీని మంత్రులతో ప్రారంభించడం జరుగుతుందనిఅన్నారు. నూతనంగా చేపట్టిన ఇంటిగ్రేట్ పాఠశాల భవన నిర్మాణ పనులను నాణ్యతతో పనులు చేసి నిర్మాణ పనులను సంవత్సరంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. గిరిజన విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవడానికి ఐటిడిఏ ద్వారా 43 మందికి లాప్టాప్ లు అందజేయడం జరిగిందని, ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజనులు ఉన్నత చదువులు చదువుకోవడానికి ప్రత్యేక దృష్టి సారించామని వివరించారు.అంతకుముందు ములుగు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం లో షెల్ ఇన్ఫోరైక్ సౌజన్యం తో 100 మంది కి దసరా స్పెషల్ రేషన్ కిట్స్,100 దుపాట్లను మంత్రి, కలెక్టర్ తొ కలసి నిరుపేదలకు అందచేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి కొమురయ్య, ఎంపి డి ఓ, తహసిల్దార్, ఏ పి, ఓ, ఎం పి ఓ, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వార్షిక తనిఖీలో భాగంగా వాజీడు పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డా. శబరిష్

- ఆదివాసీ ప్రజలకు అండగా ఉండాలి చట్టాల పట్ల వారికీ అవగాహన కల్పించాలి

ఏటూరునాగారం(వాజెడు) అక్టోబర్11 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: ఆదివాసీ ప్రజల ప్రాణాలు బలిగొంటున్న మావోయిస్టుల కదలికలపై నిఘా పెంచాలి ఫిర్యాదు దారుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలి వారికీ కనీస అవసరాలు కల్పించాలి విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవుజిల్లా ఎస్ పి డా. శబరిష్ ఐ పి ఎస్లి ఈ రోజు వార్షిక తనిఖీల్లో భాగంగా వాజీడు పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పి డా. శబరిష్ ఐ పి ఎస్ తనిఖీ చేసారు. స్టేషన్ లోని రికార్డ్స్ ను పరిశీలించి కేసుల నమోదు వాటి యొక్క స్థితి గతులను తెలుసుకుని పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్ సిబ్బంది యొక్క కిట్ ఆర్టికల్స్, ఆయుధ సామాగ్రిని ని తనిఖీ చేసారు. ఈ తనిఖీలో ఎస్పీ సిబ్బందితో మాట్లాడుతూ :- బాధిత వ్యక్తుల నుంచి ఫిర్యాదును స్వీకరించిన అనంతరం వారికి వెంటనే రసీదు అందించాలని ఎఫ్ ఐ ఆర్ నమోదు నిష్పక్షపాతంగా నిర్వహించాలని వాసిడి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివాసి ప్రజలు ఎక్కువ సంఖ్యలో ఉన్నందున వారికి చట్టాల పట్ల అవగాహన కల్పించాలని వారికి అండగా ఉండాలని మావోయిస్టు ప్రబంధ ప్రాంతమైనందున ప్రజల భద్రతనే ధ్యేయంగా పనిచేయాలని ఎస్పీ తెలియజేశారు. అనంతరం ఎస్పీ పోలీస్ స్టేషన్ ఆవరనలో గల నమోదు కాబడని లేదా దిలివేయబడిన వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ ఉద్యోగం అనేది భాద్యతతో కూడుకున్నదని క్రమశిక్షనతో ఉద్యోగం చేయాలనీ విధులలో నిర్లక్ష్యం వాయిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బంది యొక్క సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కార దిశగా ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐ వెంకటాపురం కుమార్ వాజీడు ఎస్సై హరీష్ , ఏ ఎస్ ఐ ఇమన్నావల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

పలు సమస్యలపై అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 11 (నిజం చెపుతాం) నల్లచెరువు కట్టపై ఉన్న గ్రిల్స్ కు కాంగ్రెస్ పార్టీ గుర్తు వచ్చేవిధంగా మూడు రంగుల కలర్స్ వేశారని పరిశీలించి చర్యలు తీసుకోవాలని అదే విధంగా పట్టణంలో ఫ్లెక్సీలు మరియు చెరువు కట్టలపై పరిశుభ్రత పట్ల మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం గూర్చి వివరించడం జరిగింది. వినతి పత్రం సమర్పించిన వారిలో జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్,పట్టణ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్,మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,కౌన్సిలర్స్ బండారు.కృష్ణ,నాగన్న యాదవ్,స్టార్.రహీమ్,సయ్యద్.జమీల్ ఉన్నారు.నందిమల్ల.అశోక్ జిల్లా మీడియా కన్వీనర్

సింహవాహినిగా మహిషాసుర మర్ధినికి భక్తులు ప్రత్యేక పూజలు

- అష్టభుజాలతో అవతరించిన అమ్మవారికి పసుపు కుంకుమార్చనలు

- చండీ సప్తశతీ హెూమంతో శత్రుభయలు తొలగి విజయం సిద్ధిస్తుంది

- అమ్మవారి పూజ కార్యక్రమంలో ఉల్వాల లక్ష్మి శేఖర్ రెడ్డి దంపతులు

దేవరకద్ర/కొత్తకోట అక్టోబర్ 11 (నిజం న్యూస్): దేవి శరన్నవరాత్రి మహెూత్సవాలను పురస్కరించుకొని పట్టణంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహాల ఏర్పాటులో భాగంగా శుక్రవారం అమ్మవారు మహిషాసుర మర్ధినిగా దర్శనమిచ్చింది. అష్టభుజాలతో సింహమాయినిగా అవతరించిన అమ్మవారి పూజా కార్యక్రమంలో గౌవురెడ్డి పల్లి రిషి చికెన్ వ్యాపార నిర్వాహకులు ఉల్వాల లక్ష్మి శేఖర్ రెడ్డి దంపతులు, దీపిక శివ దంపతులు శోభ రాణీ , శేషి కుమార్ కుటుంబ సభ్యులు పాల్గొని అమ్మవారికి నూతన పట్టు వస్త్రాలు సమర్పించి.. పసుపు కుంకుమలతో అర్చన చేస్తూ పూలతో ప్రత్యేక పూజలు నిర్వహించి.. ఆ జగన్మాత కృపకు పాత్రులయ్యారు. అనంతరం భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటూ ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఉల్వాల లక్ష్మి శేఖర్ రెడ్డి దంపతులు మాట్లాడుతూ అమ్మవారు మహిషాసురుడనే రాక్షసుడిని సంహరించి ఉగ్రరూపాన్ని దాల్చినట్లుగా పేర్కొన్నారు. సకల దేవి దేవతల శక్తులన్నీ ఈ దేవిలో మూర్తి భవించాయని.. మానవ నేత్రంతో చూడటానికి సాధ్యం కానీ దివ్య తేజస్సుతో అనేక ఆయుధాలతో సింహవాహినియై దుర్గమ్మ భక్తులకు దర్శనభాగ్యం కల్పిస్తుందన్నారు. మహిషాసుర సంహారం జరిగిన రోజునే మహర్నవమిగా ఈ రోజును జరుపుకోవడం భక్తులు చేస్తారు. ఈ రోజున చండీ సప్తశతీ హెూమం చేస్తారని.. ఈ హెూమాన్ని చేస్తే శత్రుభయం తొలగి అన్ని విధాలుగా విజయం కలుగుతుందని భక్తులు ప్రగాఢ విశ్వాసంగా పేర్కొన్నారు. పూజా కార్యక్రమం అనంతరం భక్తులు తీర్ధ అన్నప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గౌవురెడ్డి పల్లి రిషి చికెన్ వ్యాపార నిర్వాహకులు ఉల్వాల లక్ష్మి శేఖర్ రెడ్డి దంపతులు, దీపిక శివ దంపతులు శోభ రాణీ , శేషి కుమార్ కుటుంబ సభ్యులు కాలనీవాసులు గ్రామ పట్టణ ప్రజలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

విచ్చలవిడి గా.. నాటు సారా అమ్మకాలు..

- ఎక్స్ఛేంజ్ అధికారుల జాడ ఎక్కడ..

చర్లఅక్టోబర్11 నిజం న్యూస్) పచ్చని కాపురాలలో నాటు సారా చిచ్చు పెడుతుంది. నాటు సారా విక్రయాలు జోరుగా సాగుతున్నాయి.. ద్విచక్ర వాహనాలపై వందలాది లీటర్ల రవాణా చేస్తున్నారు మండలంలోని లింగాపురంపాడు గ్రామం లో రాత్రి సమయంలో గుడుంబా రవాణా చేస్తున్న వ్యక్తి ని పట్టుకొని నిలదీ సారు అతని వద్ద నుండి 50 లీటర్ల నాటు సారా ని స్వాధీనం చేసుకొని గ్రామస్తుల సమక్షంలో సారా ధ్వంసం చేశారు గ్రామంలో సారా అమ్మే వాళ్ళ ఇండ్లలో ఉన్న సారా క్యాన్లను పట్టుకొని మొత్తం సారాను కింద పార పోసారు ఇకనుండి గ్రామంలో గుడుంబా అమ్మ వద్దని అమ్మేవాళ్లను గ్రామస్తులు హెచ్చరించారు

అమ్మవారి ఆలయం వద్ద అన్నదానం

చర్ల అక్టోబర్11(నిజం న్యూస్) మండల కేంద్రంలోని సాలె బజారులో దసరా నవరాత్రుల సందర్భంగా విజయ దుర్గ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి సుమారు 2000 మందిభక్తులు హాజరయ్యారు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఆటంకం లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారు..

నూతన గ్రంథాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ:, అక్టోబర్ 11(నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ప్రభుత్వ ఐటిఐ కాలేజీ ప్రాంగణంలో శాఖ నూతన గ్రంథాలయం ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం అనంతరం గ్రంథాలయంలోని పుస్తకాలను పరిశీలించి పుస్తకాలను చదివి గ్రంథాలయం ఆవరణంలో మొక్కని నాటారు పాయం మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన గనులు అని గ్రంథాలయంలో చరిత్రత్మిక పుస్తకాలను చదవడం వలన విద్యార్థులు యువకులు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు తెలియజేశారుఈ కార్యక్రమానికి మణుగూరు తాహసిల్దార్, ఎంపీటీవో , ఎంపీ ఓ మున్సిపల్ కమిషనర్, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, పిరినకి నవీన్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్యే జిఎంఆర్ కృషితో నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎన్.జే బోయెజ్

దేవరకద్ర/కొత్తకోట అక్టోబర్ 11(నిజం న్యూస్): నియోజకవర్గంలోని సీసీ కుంట మండలంలో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు కృషిచేసిన దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డికి జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎన్.జే బోయెజ్ ప్రత్యేక కృతజ్ఞత అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎన్.జే బోయెజ్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో విద్యా ప్రమాణాలు అందించేందుకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణంలో భాగంగా దసరాకు ఒక రోజు ముందు భూమి పూజ చేసుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 28 నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెట్ స్కూళ్ల నిర్మాణానికి చుట్టిందని.. అందులో దేవరకద్ర నియోజకవర్గానికి ఎమ్మెల్యే జిఎంఆర్ కృషి పట్టుదలతో పట్టుబట్టి మరీ ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను తీసుకువచ్చారన్నారు. ముఖ్యంగా దేవరకద్ర నియోజకవర్గంలో పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని డిగ్రీ కాలేజ్ ఏర్పాటుతో విద్యా వ్యాప్తికి కృషి చేస్తున్నారన్నారు. అంతేకాకుండా జాతీయ రహదారిలో అత్యవసర సేవల కోసం మూసాపేటలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు ఎమ్మెల్యే జిఎంఆర్ కుర్చీ పట్టుదలకు నిదర్శమని అన్నారు. అతి తక్కువ సమయంలో దేవరకద్ర నియోజకవర్గాన్ని రాష్ట్రస్థాయిలో గుర్తింపు తీసుకువచ్చిన శాసనసభ్యులుగా ఎమ్మెల్యే జిఎంఆర్ ను కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలతో కృతజ్ఞతలు తెలియజేశారు.

దుర్గా కంపెనీ లో కాంట్రాక్ట్ ఉద్యోగుల ఆత్మీయ సహపంక్తి భోజనం కార్యక్రమం

- నటరాజన్ ముత్తు కుమార్ ఆధ్వర్యంలో 1000 మందికి సహపంక్తి భోజనం కార్యక్రమం విజయవంతం.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 11 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మణుగూరు ఏరియా లో 2023 – 24 వార్షిక సంవత్సరం 700 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని 100% సాధించిన సందర్భంగా సింగరేణి సంస్థ మేనేజింగ్ చైర్మన్ డైరెక్టర్ ఎన్. బలరాం నాయక్ ఐఆర్ఎస్ ఆదేశాలను సారంగా దసరా పండుగ సందర్భంగా కార్మికులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగానే మణుగూరు సింగరేణి లో ఉజ్వల సింగరేణి ఉద్యోగుల పాత్ర అనే కార్యక్రమం ద్వారా సింగరేణి ఉద్యోగులకు ,కాంట్రాక్ట్ ఉద్యోగులకు సహపంక్తి భోజనాల కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా మణుగూరు సింగరేణి లోని దుర్గ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ మేనేజర్ నటరాజన్ ముత్తుకుమార్ ఆధ్వర్యంలోకాంట్రాక్ట్ ఉద్యోగుల ఆత్మీయ సహపంక్తి భోజనాలు వెయ్యి మందికి ఘనంగా నిర్వహించడం జరిగింది.

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టేట్ స్టీరింగ్ కమిటీ చైర్మన్ గా రెండోసారి డాక్టర్ కే.వి కృష్ణారావు నియామకం

ఖమ్మం బ్యూరో అక్టోబర్ 11 (నిజం చెపుతాం న్యూస్) తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ గా డాక్టర్ కే.వి కృష్ణారావు గత ఆరు సంవత్సరాల నుండి తమ వంతు బాధ్యతలను నిర్వహిస్తూ గత సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టేట్ స్టీరింగ్ కమిటీ చైర్మన్ బాధ్యతలు తీసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం రావాలనే నినాదంతో తెలంగాణ ఉద్యమకారులను భాగస్వాములు చేసి ప్రభుత్వం ఏర్పాటు లో సమర్థవంతంగా పనిచేశారు . కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో డాక్టర్ కే.వి కృష్ణారావు చేసిన కృషి నీ గ్రహించి రెండోసారి కూడా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టేట్ స్టీరింగ్ కమిటీ చైర్మన్ పదవిని ఏకగ్రీవంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ ప్రకటించారు . ఈ సందర్భంగా డాక్టర్ కే.వి కృష్ణారావు మాట్లాడుతూ ఉద్యమకారులందరును కలుపుకొని పోయి తెలంగాణ ఉద్యమకారుల హక్కుల కొరకై పోరాడి ఉద్యమని మరింత బలోపేతం చేయడానికి తమ వంతు కృషి చేస్తానన్నారు . తమపై నమ్మకంతో మరోసారి ఈ బాధ్యత అప్పజెప్పినందుకు రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ కు మరియు రాష్ట్ర కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .

ఎమ్మెల్యే పాయం, ఏరియా జిఎం ను కాంట్రాక్ట్ కార్మికుల ఆత్మీయ సత్కారం

- మా కష్టాన్ని గుర్తించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: అక్టోబర్ 11(నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం: సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు వార్షిక లాభాలలో భాగస్వాములు చేస్తూ వారికి కూడా ఐదువేల రూపాయలు ప్రత్యేక ప్రోత్సాహక బోనస్ చెల్లించడం మరియు ప్రభుత్వ సిఎండి ఎం బలరాం (ఐఆర్ఎస్) ఆదేశాల మేరకు శుక్రవారం నాడు వివిధ గనులు డిపార్ట్మెంట్ లలో యాజమాన్యం ఏర్పాటుచేసిన సహపంక్తి భోజనాలకు పర్మినెంట్ కార్మికులతో పాటు కాంట్రాక్ట్ కార్మికులను కూడా ఆహ్వానించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ శుక్రవారం మధ్యాహ్నం పీకే ఓసి సెక్షన్ 2 కార్యాలయంలో యాజమాన్యం ఏర్పాటు చేసిన సహా పంక్తి భోజనాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ని ఏరియా జి ఎం దుర్గం రామచందర్ ని కాంట్రాక్ట్ కార్మికులు శాలువా పుష్పగుచ్చం, బుద్ధుని చిత్రపటంతో ఆత్మీయ సత్కారం చేసి రాష్ట్ర ప్రభుత్వంపై యాజమాన్యంపై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సింగరేణి రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ సామాజిక కార్యకర్త అంగోత్ మంగీలాల్ మాట్లాడుతూ సింగరేణి ఉత్పత్తి ఉత్పాదకతలతో పాటు రవాణా, అన్ని విభాగాలలో సైతం పర్మినెంట్ కార్మికులతో పాటు కాంట్రాక్ట్ కార్మికుల పాత్ర కూడా అనిర్వచనీయమని తమ వంతు కర్తవ్యం గా శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ని ఏరియా ప్రధాన అధికారి అయిన జిఎం దుర్గం రామచందర్ ని శాలువా పుష్పగుచ్చంతో ఆత్మీయ సత్కారం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నామని తెలిపారు, ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సింగరేణి యాజమాన్యానికి అనునిత్యం తమకోసం ఐక్య పోరాటాలు నిర్వహిస్తున్న కార్మిక సంఘాలకు, తమకు ఎంతగానో ప్రోత్సహిస్తున్న సింగరేణి కార్మికులకు,కేంద్ర కార్మిక శాఖ అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే దసరా నాటికి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఓబి వర్కర్లకు ప్రైవేటు సెక్యూరిటీ గార్డులకు ప్రైవేటు వాహన డ్రైవర్లకు , సింగరేణి సోలార్ విద్యుత్ ప్లాంట్ కాంటాక్ట్ కార్మికులకు కూడా హై పవర్ కమిటీ వేతనాలు అమలు అయ్యేవిధంగా తగు చర్యలు చేపట్టాలని వేదికపై శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుని ఏరియా జిఎం ని ఇతర అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికార ప్రతినిధి ఎస్ రమేష్,ఏఐటీయూసీ నాయకులు వై రాంగోపాల్, ఐ ఎన్ టి యు సి నాయకులు వత్సవాయి కృష్ణంరాజు,సిల్వేరు గట్టయ్య,కాంట్రాక్ట్ కార్మికులు ఉప్పల శివ రామకృష్ణ, రావులపల్లి ముత్తమ్మ, కొప్పుల సీత,కళావతి, కుమారి, కలమ్మ, రమణ,శ్రీనివాస్, కస్నా, ప్రసాద్, నాగేశ్వరరావు, తిరుపతి ,రాజు ,మహర్షి, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

తల్లాడ అక్టోబర్ 11(నిజం న్యూస్):– మండలం అంజనాపురం గ్రామంలోనీ గవర్నమెంట్ స్కూల్లో గురువారం రాత్రి సద్దుల బతుకమ్మ సంబరాలు ఆర్ఎంపి వైద్యుడు వెంకటేశ్వరరావు, పాముల ముత్యాలరావు, పాలవెల్లి రాము ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలు తయారుచేసి,బతుకమ్మ పాటలతో కోలాట నృత్యాలతో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

టార్గెట్ డియస్సీ గ్రూప్ నుండి యాభై మంది డియస్సీ- 2024కు ఎంపిక

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: అక్టోబర్ 11 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం రామానుజవరం లో ఫిజిల్ సైన్స్ ఉపాధ్యాయుడు జి.సురేష్ “టార్గెట్ టెట్/డియస్సీ” గ్రూప్ ను ఏర్పాటు చేసి అభ్యర్థులకు ఉచితంగా కోచింగ్ ఇచ్చారు. ముఖ్యంగా వేలకు వేలు ఫీజ్ కట్టి కోచింగ్ కు వెళ్ళ లేని పేద అభ్యర్థులు, గృహిణులు ఆ గ్రూప్ లో జాయిన్అయ్యారు. ఉపాధ్యాయులు సురేష్ సొంతంగా తయారు చేసిన మెటీరియల్ ఉచితంగా అందించారు. క్రమం తప్పకుండా ప్రతి రోజు సాయంత్రం ఆన్లైన్ లో పరీక్ష నిర్వహించేవారు. సందేహాలను వాట్సాప్ గ్రూప్ లోనే తీర్చేవారు. సమకాలినాంశాలమీద మంచి పట్టు సాధించేలా చేసారు. ఆ విధంగా తర్ఫీదు పొందిన వివిధ జిల్లాలకు చెందిన సుమారు 50 మంది ఇటీవల తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన డియస్సీ లో ప్రభుత్వ కొలువు సాధించారు. ఉపాధ్యాయుడు జి.సురేష్ కృషిని పలువురు అభినంధించారు.

హాఫిజ్ పేట్ డివిజన్ మియాపూర్ అంబేద్కర్ నగర్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

శేరిలింగంపల్లి, అక్టోబర్ 11(నిజం చెపుతాం) : – శేరిలింగంపల్లి మండలం హాఫిజ్ పేట్ డివిజన్ అంబేద్కర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ నగర్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు జరిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు వారు మాట్లాడుతూ ఈ బతుకమ్మ పండుగను ఆడపడుచులు ప్రతి ఒక్కరు జరుపుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మియాపూర్ అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బస్తీ వాసులు మరియు చుట్టుపక్కల కాలనీ వాసులో పిల్లలు పెద్దలు అందరూ ఎంతో సంతోషంగా పాల్గొన్నారు.

పారిశుద్ధ కార్మికులకు చీరలు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్ వెంకటేష్ ముదిరాజ్

శేరిలింగంపల్లి,అక్టోబర్ 11 (నిజం చెపుతాం) : – శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల శ్రీకృష్ణ కాలనీలో జిహెచ్ఎంసి పారిశుద్ధ కార్మికులకు దసరా పండుగ సందర్భంగా వారికి చీరలు కానుకగా ఇచ్చిన గచ్చిబౌలి డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎల్ వెంకటేష్ ముదిరాజ్ ఈ సందర్భంగా నల్లగండ్ల శ్రీకృష్ణ కాలనీ ప్రాంతాలను అనునిత్యం శుభ్రంగా ఉండడానికి కష్టపడుతున్న పరిశుద్ధ కార్మికులకు అండగా ఉంటూ వారికి దసరా పండుగకు చిరు కానుక ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు.

పాశంమైలారం లో ఘనంగా బతుకమ్మ సంబరాలు..

- మోటే కృష్ణ ఆధ్వర్యంలో అంబురాన్నంటిన బతుకమ్మ సంబరాలు

పటాన్ చెరు అక్టోబర్11 (నిజం చెపుతాం)పటాన్ చెరు మండలం పాశంమైలారం గ్రామంలో బతుకమ్మ సంబరాలు అంబరాంనంటి బుధవారం పాశంమైలారం పారిశ్రామిక వాడ లోని అ గ్రామంలో బతుకమ్మ సంబరాల సందర్భంగా భారీ సంఖ్యలో ప్రజలు బతుకమ్మ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సాంస్కృతిక, కళా ప్రదర్శనలు నిర్వహించారు.మోటె కృష్ణ యాదవ్ మాట్లాడుతూ, తెలంగాణలో చారిత్రాత్మకమైన పండుగ కాకతీయ కాలంలో జరిగిన ఒక యదార్ధ గాధ ఆధారంగా ఈ పండుగ ఆచరణలోకి వచ్చిందని అన్నారు. బతుకమ్మను అమ్మవారి స్వరూపంగా కాలానుగుణంగా గుమ్మడి పూలు, తంగేడు పూలు పలు రకాల పూలతో గుండ్రంగా పేర్చి మధ్యలో గౌరీ దేవిని పెట్టి అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. తొమ్మిది రోజులపాటు మహిళలు మాత్రమే జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ అని, తెలంగాణ ప్రజల సంస్కృతికి ప్రతీక అని, మహిళలను పాశంఒక్కచోటకు చేర్చి ఆరోగ్యం, ఆనందాన్ని అందించే పండుగ బతుకమ్మ పండుగ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ స్థాయి మానవ వనరుల తయారీ లక్ష్యంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్థాపన

- రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక,ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు
- అత్యాధునిక వసతులతో సుమారు 25 ఎకరాలలో స్కూల్ నిర్మాణం
- కుల,మత వర్గాంతరాలు లేని విద్యాలయం
- క్రీడలను ప్రోత్సహించేలా విద్యార్థులకు అవసరమైన సదుపాయాల కల్పన
- వచ్చే విద్యా సంవత్సరం నాటికి నిర్మాణాలు పూర్తి
- మధిర నియోజకవర్గం బోనకల్ మండలం లక్ష్మీపురంలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి

బోనకల్, అక్టోబర్ 11,(నిజం చెపుతా%శీ%) :మన విద్యార్థులను ప్రపంచ స్థాయి మానవ వనరులుగా తయారు చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.శుక్రవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి,జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ లతో కలిసి మండలంలోని లక్ష్మీపురంలో సుమారు 25 ఎకరాల స్థలంలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టివిక్రమార్కమాట్లాడుతూ,లక్ష్మీపురం గ్రామం నుంచి తెలుగు ప్రజలందరికీ విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.విజయదశమి నుంచి ప్రారంభించే మంచి కార్యక్రమాలు విజయవంతం అవుతాయని, నేడు ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల జీవితాలను సమూలంగా మార్చగలిగే విద్యా వ్యవస్థకు అధికంగా నిధులు కేటాయించాలని, ప్రపంచంతో పోటీ పడే విధంగా మన విద్యార్థులను తయారు చేసుకునేందుకు అవసరమైన సిలబస్, మౌళిక వసతులు ఏర్పాటు చేసుకోవాలని , భవిష్యత్తులో ప్రపంచానికి మానవ వనరులను అందించాలనే ఉద్దేశంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లను ప్రారంభించామని అన్నారు.సమాజాన్ని ఎస్సి, ఎస్టీ, బీసీ మైనారిటీ వంటి కులాలకు మతాల పేరుతో విడదీయకుండా ఉమ్మడి కుటుంబంలా అందర్నీ కలుపుకొని ముందుకు తీసుకెళ్లాలనే ఉద్దేశంతో సమీకృత విద్యా సంస్థలను ఏర్పాటు చేసి అన్ని వర్గాల ప్రజలకు విద్యను అందించే కార్యక్రమానికి నాంది పలికామని అన్నారు. సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలు ఆలోచన వచ్చినప్పుడు, ఇది సాధ్యమేనా అని నవ్వుల పాలు అంశంగా ప్రతిపక్షాలు భావించాయని, తమ ప్రభుత్వం విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇస్తుందని బడ్జెట్లోనే స్పష్టంగా చెప్పిందని అన్నారు. విద్యలో సమూలమైన విప్లవాత్మకమైన మార్పులు తీసుకుని వస్తామని అన్నారు. గత ప్రభుత్వాలు 3 లక్షల కోట్ల బడ్జెట్ ఉన్నప్పటికీ రెసిడెన్షియల్ పాఠశాలలకు గత సంవత్సరం కేటాయించింది కేవలం 73 కోట్లు మాత్రమేనని, ప్రజా ప్రభుత్వం 5 వేల కోట్లు కేటాయించినప్పుడు ఇది అవుతుందా అని ఎగతాళి చేశారని, సంకల్పం, చిత్తశుద్ధి ఉంటే చేసే పని మంచిదైతే సాధ్యం కానిది ఏది లేదని, 5 వేల కోట్ల రూపాయలు ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థలకు ఖర్చు చేయబోతున్నామని అన్నారు.శుక్రవారం ముఖ్యమంత్రి నేడు దసరా సందర్భంగా ఒకే రోజు 28 పాఠశాలలకు శంకుస్థాపన చేయాలని నిర్ణయించుకున్నామని, అసెంబ్లీ నియోజకవర్గాల్లో స్థలాలు గుర్తించిన పాఠశాలలకు మొదటి విడతగా మంజూరు చేశామని అన్నారు. షాద్ నగర్ నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, మధిర నియోజకవర్గంలోని లక్ష్మీ పురంలో తాను, రాష్ట్ర వ్యాప్తంగా మంత్రులందరూ తమ తమ నియోజక వర్గాలలో నేడు శంకుస్థాపన చేస్తున్నారని అన్నారు..వచ్చే విద్యా సంవత్సరం నాటికి ఈ పాఠశాలలు పూర్తి చేసి పిల్లలు వీటిలో చదువుకునేలా ఆదేశాలు జారీ చేశామని అన్నారు. ఈ పాఠశాలలు ఎలా ఉండాలి అనే అంశంపై ముఖ్యమంత్రి, తాను మూడు నెలలుగా కసరత్తు చేస్తున్నామని, ఏ స్థాయిలో ఉండాలి, ఎటువంటి సౌకర్యాలు ఉండాలి, విద్యార్థులకు ఏం నేర్పాలి, విద్యతో పాటు క్రీడలలో నైపుణ్యం కల్పించడం మొదలగు అంశాలు విపులంగా చర్చించామని అన్నారు. విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలు ఈ ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థలకు పొందుపరిచిన తర్వాతనే భూమి పూజ చేస్తున్నామని అన్నారు.లక్ష్మీపురంలో స్థానిక పరిస్థితులు, స్థలం వివరాలు, గాలిలో తేమ, గాలి ప్రవాహం వంటి అనేక అంశాలను స్టడీ చేసి సాంకేతికంగా డిజైన్ తయారు చేసామని తెలిపారు. విద్య అంటే కేవలం పాఠాలు చెప్పడం, పాఠ్యాంశాలు తెలుసుకోవడం మాత్రమే కాదని, విద్య మనల్ని సమగ్రంగా మార్చే అద్భుతమైన ఆయుధమని అన్నారు. ప్రపంచ విద్యావేత్తలు చెప్పిన విధంగా విద్య అంతిమ లక్ష్యం విముక్తి అని, ప్రపంచంలోనే అనేక అణగారిన పరిస్థితులకు పరిష్కారం, సమాంతరాలను తగ్గించేందుకు విద్య ద్వారా మాత్రమే సాధించ వచ్చని అన్నారు.ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల్లో అన్ని వర్గాల వారికి అడ్మిషన్స్ ఇస్తామని, అందరికీ కామన్ క్రీడా ప్రాంగణాలు, ల్యాబ్, డైనింగ్ హాల్స్, వినోదం కోసం పనికి వచ్చే ఓపెన్ థియేటర్, క్రీడల కోసం క్రికెట్, ఫుట్ బాల్ స్టేడియం వంటి సౌకర్యాలు ఉంటాయని అన్నారు. భవిష్యత్తులో ఇది కోల్పోయా మనే భావం చిన్న పిల్లల మనసులో పోకుండా అవసరమైన చర్యలు తీసుకున్నామని అన్నారు. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో కరెంట్, కిటీకి, ఫర్నీచర్ తలుపులు వంటి కనీస అవసరాలు తీర్చలేదని, 1100 కోట్లు కేటాయించి, గ్రామాల్లో డ్వాక్రా మహిళా సంఘాలచే ఏర్పాటు చేసిన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా వాటిని బాగు చేశామని అన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలకు ఉచిత విద్యుత్ సరఫరాను ప్రారంభించామని అన్నారు.విద్యా శాఖపై సంపూర్ణంగా రివ్యూ చేసి 21,419 ఉపాధ్యాయులకు ఒకేసారి పదోన్నతులు కల్పించామని, దీని ద్వారా వారిలో విశ్వాసం పెంచామని, 34 వేల పైగా టీచర్లను పారదర్శకంగా బదిలీ చేశామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలను పరిష్కారం చేస్తూ ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల నిర్మాణం చేపట్టామని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల నిర్మాణం తర్వాత ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు మూసివేస్తారని అనుమానం ఉందని, పక్కా భవనాలు ఉన్న ఏ రెసిడెన్షియల్ స్కూల్ మూసి వేయడం జరగదని, కొత్తగా నిర్మించే పాఠశాలలకు భవన నిర్మాణం చేసి స్టాఫ్ కేటాయిస్తామని అన్నారు. కళ్యాణ మండపం, చిన్న, చిన్న షెడ్లలో ఉన్న పాఠశాల విద్యార్థులను ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థల్లో భాగస్వామ్యం చేస్తామని అన్నారు. లక్ష్మీపురం చుట్టు పక్కల గ్రామాలు సమాజంలోని రుగ్మతులపై పోరాటం చేశారని, స్వాతంత్ర్య పోరాటం, సాయుధ రైతాంగ పోరాటం పెద్ద ఎత్తున జరిగిందని అన్నారు. ప్రాణాలు సైతం త్యాగం చేసి ప్రజల కోసం పోరాడిన మహనీయులు పుట్టిన గ్రామాలుగా వీటిని గుర్తు చేసుకుంటున్నామని అన్నారు. అటువంటి మహనీయుల త్యాగాలు వృధా పోవద్దని, ఆ మహనీయులు నవ సమాజ నిర్మాణం కోసం పని చేశారని అన్నారు. సంపద సృష్టించి పేదల అభ్యున్నతికి ఖర్చు చేస్తామని, ప్రతి ఒక్కరూ ఎదగాలని, అన్ని వర్గాల ప్రజలు ఎదిగేందుకు కావలసిన నిర్ణయాలు తీసుకుంటామని, వీటిని అడ్డుకునేందుకు కొంతమంది విష ప్రయత్నం చేస్తున్నారని, వాటికి అడ్డుకట్ట వేసి ముందుకు పోదామని, అడ్డంకులకు భయపడి అభివృద్ధి ఆపుతామని ఎవరైనా అనుకుంటే పొరపాటు అని అన్నారు. నేను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నానని, తాను 7 కిలోమీటర్లు నడిచి వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి ఉందని, తాను పడిన ఇబ్బందులు ఎవరు పడవద్దనే సంకల్పంతో, ప్రతి తల్లి కోరికలను దృష్టిలో పెట్టుకొని ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల రూపకల్పన చేశామని ఉపముఖ్యమంత్రి అన్నారు. ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థలను పరిశీలించేందుకు అనేక మంది వస్తారని, వారి రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. పాతర్లపాడు నుంచి గోవిందాపురం 6 కి.మి. రోడ్డు 20 కోట్లతో, రేపల్లెవాడ నుంచి లక్ష్మీపురం 6.8 కోట్లతో, లక్ష్మీపురం నుంచి పాతర్లపాడు రోడ్డు మంజూరు చేశామని అన్నారు. మాకు భేషజాలు, శషభిషలు లేవని, ప్రజలకు మంచి జరిగే ఏ విషయం పైనైనా సలహాలు అందిస్తే తప్పనిసరిగా పాటిస్తామని అన్నారు. మన రాష్ట్రం ప్రగతి శీలగా ఉండాలని కోరుకునే మేధావులు, విద్యా వంతులు ఈ పాఠశాలలను మెరుగ్గా నిర్వహించేందుకు సలహాలు సూచనలు అందించాలని ఉపముఖ్యమంత్రి కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, రెండు నెలల క్రితం ఉప ముఖ్యమంత్రి రివ్యూ సమావేశం నిర్వహించి ఆంగ్ల భాష పరిజ్ఞానాన్ని విద్యార్థులలో ఎలా పెంచాలని చర్చించారని, ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల రూపకల్పనలో డిప్యూటీ ముఖ్యమంత్రి పాత్ర కీలకమైందని అన్నారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల వంటి సౌకర్యం ప్రపంచంలో ఎక్కడా లేదని, ఇది చాలా ప్రత్యేకమైందని, ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీ వర్గాల పిల్లలు ఒకే చోట చదువుకునేందుకు అవసరమైన వస్తువులతో ప్రభుత్వం దీన్ని నిర్మిస్తుందని అన్నారు. విద్యార్థులు చాలా మంది హైదరాబాద్ కు చదువు కునేందుకు వస్తారని, ఇటువంటి పాఠశాలలు నిర్మించడం ద్వారా ఆ అవసరం రాదని అన్నారు. మనం నిర్మించే పాఠశాలలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శవంతం కావాలని ఎంపీ ఆకాంక్షించారు.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మనం ఏ కులం, ఏ వర్గం వారైనా మన పిల్లలకు మంచి విద్యను అందించాలని కోరుకుంటామని, అదే ఆలోచనతో ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అన్ని వర్గాల వారికి రెసిడెన్షియల్ సౌకర్యాలు ఒకే చోట కల్పిస్తూ నాణ్యమైన విద్య అందించేందుకు అద్భుతమైన మౌళిక వసతులతో సౌకర్యవంతమైన భవనాలు నిర్మిస్తుందని అన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల ద్వారా 3 వేలకు పైగా విద్యార్థులు ఒకే చోట విద్య అభ్యసిస్తారని తెలిపారు. విద్యతో పాటు ప్రపంచ క్రీడా సదుపాయాలు, సాంస్కృతిక కళల పెంపుదలకు అవకాశం ఉంటుందని అన్నారు. ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా అందరు పిల్లలు ఎదగాలని ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ,లక్ష్మీపురంలో నేడు పండుగ వాతావరణం ఉందని, అన్ని వర్గాల విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించాలని ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థలను డిప్యూటీ సీఎం రూపకల్పన చేశారని అన్నారు. ప్రైవేటుకు ధీటుగా విద్య అందించేందుకు ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థలు రూపొందించామని, ఇక్కడ చదువుకునే విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు సాధించాలనే ఉద్దేశ్యంతో వసతుల కల్పన జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల్ నాగేశ్వర రావు,రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యం,డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు,పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గారావు,మాజీ జెడ్పిటిసి సభ్యులు మొదటి సుధీర్ బాబు,గోవిందాపురం(ఎల్) గ్రామ మాజీ సర్పంచ్ ఉమ్మినేని బాబు,లక్ష్మీపురం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మర్రి రామారావు,డిఇఓ సోమశేఖరశర్మ,తాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, అదనపు ఎంపీడీవో వివిఎస్ శాస్త్రి,ఎంఈఓ దామాల పుల్లయ్య,ఆర్అండ్ బి ఎస్ఇ హేమలత, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి,ప్రజాప్రతినిధులు,ఆయా శాఖల అధికారులు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా లక్ష్మీపురం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం

- నేను ప్రభుత్వ బడిలోనే చదివాను.., ఆ ఇబ్బందులు ఏంటో నాకు తెలుసు.
- ప్రజల కోసం ప్రాణాలర్పించిన మహనీయుల ఆశయాలు, ఆలోచనలను అమలు చేస్తాం
- రాష్ట్ర అభివృద్ధిలో నా పాత్రతో పాటు ఓటు వేసిన మధిర ప్రజలకు వాటా ఉంది.
- లక్ష్మీపురంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- లక్ష్మీపురంలో వేదిక పైకి ఆహ్వానించి మాట్లాడించి ప్రతిపక్షాలకు అరుదైన గౌరవం ఇచ్చిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

అంతర్జాతీయ ప్రమాణాలతో పేద విద్యార్థులకు ఉచితంగా విద్య అందించడానికి ప్రజా ప్రభుత్వం లక్ష్మీపురం గ్రామంలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల రాబోయే రోజుల్లో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉంటుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శుక్రవారం ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం లక్ష్మీపురం గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. లక్ష్మీపురం గ్రామంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి ముందే పరిసర గ్రామాలు, ఇతర ప్రాంతాల నుంచి ప్రజలు రావడానికి వీలుగా రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. రూ. 6.20 కోట్ల రూపాయలతో పాతర్లపాడు నుంచి వయా గోవిందపురం మీదుగా లక్ష్మీపురం వరకు, 6.80 కోట్ల రూపాయలతో రేపల్లెవాడ నుంచి లక్ష్మీపురం గ్రామం వరకు రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించడంతో పాటు అనేక సామాజిక రుగ్మతలపై పోరాటం చేసిన లక్ష్మీపురం పరిసర గ్రామాల ప్రజలకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలన్న సంకల్పంతో ఇక్కడ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేసిన్నట్లు వివరించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ప్రాణాలకు తెగించి రజాకారులతో పోరాడి ప్రాణాలను అర్పించిన ఆనాటి మహనీయుల త్యాగాలను వృధా పోనివ్వమని వారి ఆశలు ఆకాంక్షలు ఆలోచనలను ప్రజాస్వామిక తెలంగాణలో అమలు చేస్తామని అన్నారు. విశాలాంధ్రలో ప్రజారాజ్యం అన్న ఉద్యమం విజయవంతం కావడానికి కూడా మధిర గడ్డనే తోడ్పాటును అందించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనేక చారిత్రాత్మక పోరాటాలు త్యాగాలకు నెలవైన మధిర నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని వివరించారు. మధిర ప్రజలు ఓట్లు వేసి ఆశీర్వదించి పంపడం వల్లనే రాష్ట్ర అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు మేలు చేసే ఆలోచనలు చేసి అమలు చేస్తున్న దానిలో నాతో పాటు మధిర నియోజకవర్గ పౌరులకు ప్రతి ఒక్కరికి వాటా ఉందన్నారు.సర్కార్ బడిలోనే చదివా ..ఆ ఇబ్బందులు ఏంటో నాకు తెలుసులక్ష్మీపురం లో ఉండే నేను చదువుకోడానికి మూడో తరగతి నుంచి దగ్గర్లో ఉన్న వైరాకు ఏడు కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్లేవాడినని తన అనుభవాన్ని పంచుకున్నారు. ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు సింగల్ టీచర్, అన్ని తరగతులకు ఆయనే పాఠాలు చెప్పేవారు. మోకాళ్ళ లోతు నీళ్లు, గుట్టల మీదుగా నడుచుకుంటూ, రోడ్లు దాటుకుంటూ వైరా దాకా వెళ్లి చదువుకునే వాడిని.. నా బిడ్డ వాగు, రోడ్డు దాటుకుంటూ ఎట్లా బడికి పోతాడు, ఎలా తిరిగి వస్తాడు అని తల్లిదండ్రులు ఆందోళన చెందే వారు. మా అమ్మ నాకు స్నానం చేయించి, బట్టలు వేసి, తలదువ్వి చేయి పట్టుకొని నడిపించుకుంటూ వచ్చేది.. నేను బడికి వెళ్లి తిరిగి వచ్చేవరకు ఎదురుచూస్తూ ఉండేదని తన అనుభవాన్ని పంచుకున్నారు. ప్రతి తల్లి కోరికను మనసులో పెట్టుకొని ఈ పాఠశాలలకు నేను, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూర్చొని డిజైన్లు చేసినట్టు తెలిపారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకున్న అనుభవాలను సైతం పంచుకున్నారని వివరించారు. తాను పుట్టిన కొండారెడ్డిపల్లి నుంచి బయటికి వచ్చి చదువుకోవడంతో ఇంతగా ఎదిగాను.. నా అంతటి నాలెడ్జి ఉన్న ఎందరో నా వయసు వారు కొండారెడ్డిపల్లి లోనే ఉండడంతో వారు ఎదగలేకపోయారని.. అలాగే అక్కడే ఉండిపోయారని సీఎం తన అనుభవాన్ని పంచుకున్న విషయాన్ని భట్టి వివరించారు. మార్పుకు విద్య కారణమని మేమిద్దరం ఆలోచించి మంత్రి మండలి లో చర్చించి.. రూపొందించిన డిజైన్లను ఖరారు చేసినట్టు వివరించారు రాష్ట్రం ప్రగతి శీలంగా ఉండాలనుకునేవారు, రాష్ట్రంలో సమూలంగా మార్పులు కోరుకునేవారు మాతో కలిసి రావాలి మన బడులు ప్రపంచంతో పోటీపడేలా తయారు చేసుకుందామని పిలుపునిచ్చారు. మధిర నియోజకవర్గ ప్రజలు ఆలోచించి నాకు ఓటు వేసి.. గెలిపించి పంపడం ద్వారా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ వంటి ఆలోచనలు చేయగలుగుతున్నాను. రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయగలుగుతున్నాం.. ఈ మంచి పనుల్లో మధిర నియోజకవర్గంలోని ప్రతి పౌరునికి వాటా ఉంటుందని తెలిపారు.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సభలో ప్రతిపక్షాలకు అరుదైన గౌరవంఎన్నికల సమయంలోనే రాజకీయాలు ..ఎన్నికల తర్వాత అభివృద్ధి ప్రధానమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు గారు బలంగా విశ్వసిస్తారు. దీనికి నిదర్శనమే శుక్రవారం మధిర నియోజకవర్గం లక్ష్మీపురం గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి సందర్భంగా ఏర్పాటు చేసిన వేదిక పైకి ప్రతిపక్ష పార్టీల నాయకులను ఆహ్వానించి అరుదైన గౌరవం ఇచ్చారు. సిపిఐ పార్టీ నుంచి జితేందర్ రెడ్డి, సిపిఎం పార్టీ నుంచి పొన్నం వెంకటేశ్వరరావు, బిఆర్ఎస్ పార్టీ నుంచి ముత్తారం వెంకటి లను వేదిక పైకి ఆహ్వానించడమే కాకుండా వారితో మాట్లాడించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో వారు వ్యవహరించే హుందాతనం, గొప్పతనం గురించి సభలో మాట్లాడుకోవడం విశేషంగా వినిపించింది. ప్రజా స్వామ్య విలువలకు వారిచ్చే గౌరవం గురించి అంతా చర్చించుకున్నారు .. ప్రతిపక్ష పార్టీల నాయకుల సైతం వేదికపైకి ఆహ్వానించి గౌరవించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.సమీకృత గురుకులాల రూపకల్పనలో భట్టి కీలక పాత్ర: ఎంపీ రఘురాం రెడ్డిప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను ఒకే గొడుగు కిందికి తీసుకువచ్చి విద్యా బుద్ధులు నేర్పించేందుకు ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ రూపకల్పనలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక పాత్ర పోషించారని ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి వెల్లడించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల విద్యా విధానం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవబోతుందని చెప్పారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ రూపకల్పన చేసిందే డిప్యూటీ సీఎం భట్టి: ఎమ్మెల్యే రాందాస్ నాయక్ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ రూపకల్పన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు పేదల పట్ల ఉన్న నిబద్ధతకు అద్దం పడుతుందని వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. గత బిఆర్ఎస్ పాలకులు ప్రభుత్వ విద్య వ్యవస్థను నిర్వీర్యం చేసి పేదలకు విద్యను దూరం చేసే కుట్రలు చేసిందన్నారు. సోనియాగాంధీ ఇచ్చిన తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పేద బడుగు బలహీన వర్గాలకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయడం చారిత్రాత్మకం కానుందన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా పేదలకు ఈ విద్యా సంస్థల్లో ఉచితంగా విద్యను అందించి ప్రపంచంతో పోటీ పడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దే విప్లవాత్మకమైన మార్పుకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం నాంది పలికిందన్నారు.